ప్రజాశక్తి

మంగళవారం 12 మార్చి 2024 8 పేజీలు



గుంటూరు



పల్నాడు



ప్రశ్నిస్తున్న కార్పొరేటర్లు

కౌన్సిల్‌లో దాహం కేకలు

- బడ్జెట్‌పై చర్చకు పరిమితం కావాలని మేయర్ రూలింగ్
- అభ్యంతరం వ్యక్తం చేసిన సభ్యులు-మిగులు బడ్జెట్‌కు ఆమోదం



ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరులో తాగునీటి సమస్యపై నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో సోమవారం వాడీవేడిగా చర్చ జరిగింది. సమావేశానికి మేయర్ కావటి మనోహర్ నాయుడు అధ్యక్షత వహించారు. నగరంలో తాగునీటి సమస్యను తొలుత ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు ప్రస్తావించగా మిగతా సభ్యులు కూడా మాట్లాడబోగా మేయర్ కావటి మనోహర్ నాయుడు కలుగజేసుకున్నారు. నగరంలో తాగునీటి సమస్యలేదని, ఈ అంశంపై చర్చ అవసరం లేదని బడ్జెట్‌కు పరిమితం కావాలని రూలింగ్ ఇచ్చారు. ఇందుకు ఎమ్మెల్సీ లక్ష్మణరావు అభ్యంతరం వ్యక్తం చేశారు. వేసవిలో నీటి ఎద్దడి లేదని చెప్పడం సరికాదన్నారు. ఇప్పటికే నిత్యం పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సరిగా జరగడంలేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయన్నారు. ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, కార్పొరేటర్లు అచ్చాల వెంకటరెడ్డి, మహమూద్, నూకరపు బాలాజీ, వేములపల్లి శ్రీరాం ప్రసాద్, అజయ్ తదితరులు మాట్లాడుతూ నగరంలోని పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరా సరిగా లేదన్నారు. లీకులున్నా పట్టించుకోడం లేదన్నారు. సమ్మర్ యాక్షన్‌ప్లాన్ ఇంత వరకు రూపొందించలేదన్నారు. మానస సరోవరం వద్ద లీకుల విషయాన్ని ప్రస్తావించగా త్వరలో మరమ్మతులు చేస్తామని, ఇందుకు ఒక రోజుపశ్చిమ నియోజకవర్గంలో నీటి సరపరా నిలిపివేయాల్సి వస్తుందని ఎస్ఇ సుందరరామిరెడ్డి సమాధానమిచ్చారు. ఈ ఏడాది



సమావేశంలో అధ్యక్ష స్థానంలో మేయర్ మనోహర్ నాయుడు, కింద భాగంలో కమిషనర్ కీర్తి, ఇతర అధికారులు.. మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు (ఇన్‌సెట్)

వేసవిలో రంజాన్ వచ్చిందని అందువల్ల మసీదులకు నీటి సరఫరా ఎంతో అవసరం అన్నారు. తాగునీటి సమస్యపై మాట్లాడటానికి ప్రయత్నించిన వైసిపి కార్పొరేటర్ సాంబిరెడ్డి ప్రయత్నించగా ఆయన మైక్ కట్ చేయాలని మేయర్ ఆదేశించారు. తాగునీటి పద్దుకూడా బడ్జెట్‌లో ఉందని, ఈ అంశంపై మాట్లాడే హక్కు సభ్యులకు ఉందని ఎమ్మెల్సీ లక్ష్మణరావు చెప్పారు. కమిషనర్ క్షేత్రస్థాయిలో పర్యటించి వాస్తవ పరిస్థితులను తెలుసుకోవాలన్నారు. నల్లపాడులో రిజర్వాయర్ నిర్మాణం చేయాలని ఎమ్మెల్యే మద్దాలి గిరిధర్, ఎమ్మెల్సీ ఏసురత్నం కోరారు.

కమిషనర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ నగరంలో సమగ్ర తాగునీటి సరఫరా కోసం స్కాడా విధానం అమలు చేయనున్నామని, ప్రస్తుతం ప్రభుత్వ తుది అనుమతుల కోసం నివేదికను సిద్ధంగా ▶ 2లో

గుంటూరులో ఎస్‌బిఐ ఎదుట నిరసన



ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలి

గుంటూరు పల్నాడు జిల్లాల్లో ఎస్‌బిఐ బ్రాంచీల వద్ద సిపిఎం నిరసనలు

ప్రజాశక్తి-గుంటూరు, నరసరావుపేట

ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని పలు స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) బ్రాంచీల వద్ద సోమవారం నిరసన చేపట్టారు. ఇందులో భాగంగా గుంటూరులోని నగరంపాలెం బ్రాంచ్ వద్ద నిరసనకు సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్ అధ్యక్షత వహించారు. జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పును అనుసరించి ఎస్‌బిఐ యాజమాన్యం ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలన్నారు. ఎన్నికల బాండ్ల ద్వారా కేంద్రంలోని బిజెపి క్విడ్ ప్రోకోకు పాల్పడిందన్నారు. కార్పొరేట్లకు లాభం చేకూర్చే విధానాలు అనుసరిస్తూ, తిరిగి వారి నుండి నిధులు తీసుకుందని, మొత్తం ఎన్నికల బాండ్లలో 55 శాతం బిజెపికి, మరొక 30 శాతం ఎన్‌డిఎ భాగస్వామ్య పక్షాలకు వెళ్లాయనని తెలిపారు. దేశంలో సిపిఎం ఒక్కటే ఎన్నికల బాండ్లు తీసుకోలేదన్నారు. సిపిఎం ప్రజల ప్రయోజనాల కోసం పనిచేసే పార్టీ అని, కార్పొరేట్ల ప్రయోజనాల కోసం పనిచేసే పార్టీ కాదని స్పష్టం చేశారు. నళినీకాంత్ మాట్లాడుతూ ఎన్నికల బాండ్లు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని సుప్రీం కోర్టు స్పష్టమైన తీర్పు ఇచ్చిందని, బాండ్ల వివరాలు వెల్లడించాలని ఆదేశించిందని గుర్తు చేశారు. 21 రోజుల గడువులో వెల్లడించకపోగా, మరొక 116 రోజులు గడువు కోరటం బిజెపిని కాపాడటానికే అన్నారు. బ్యాంకింగ్ ప్రక్రియ మొత్తం డిజిటలైజేషన్ అయిన నేపథ్యంలో ఏ సమాచారమైనా క్షణాల్లో వెల్లడించే అవకాశం ఉన్నా దాదాపు నాలుగు నెలలకుగాపై గడువు కోరడం ఏమిటని ప్రశ్నించారు. ఎన్నికలు అయ్యే వరకూ వివరాలు వెల్లడించకుండా ఎస్‌బిఐపై కేంద్రం ▶ 2లో



నరసరావుపేటలో బ్యాంకు ఎదుట నిరసన

పేట బరిలో మేయర్ కావటి?

వైసిపి కొనసాగుతున్న జంబ్లింగ్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

చిలకలూరిపేట వైసిపి సమన్వయకర్త మల్లెల రాజేష్ నాయుడును మారుస్తున్నారని ఆ పార్టీ వర్గాల్లో చర్చ ప్రారంభమైంది. ఈ మేరకు మంగళవారం వైసిపి విడుదల చేసే జాబితాలో ఉమ్మడి జిల్లాలో పలువురు అభ్యర్థుల మార్పు జరగనుందని తెలిసింది. చిలకలూరిపేటకు తొలుత మంత్రి అంబటి రాంబాబు వస్తారని ప్రచారమైనా ఆయన ఆసక్తి చూపకపోవడంతో చివరిగా గుంటూరు మేయర్ కావటి మనోహర్ నాయుడి పేరును సిఎం జగన్ పరిశీలిస్తున్నారని తెలిసింది. ఈ మేరకు మనోహర్ నాయుడు సోమవారం సాయంత్రం తాడేపల్లి క్యాంపు కార్యాలయానికి వెళ్లి వైసిపి ముఖ్య నాయకులతో చర్చించినట్టు తెలిసింది. అయితే రాజేష్ నాయుడు గత మూడునెలలుగా చిలకలూరిపేటలో చురుగ్గా పనిచేస్తున్నా ఆర్థిక సంబంధ వ్యవహారాల్లో అధిష్టానం ఆశించిన విధంగా ఖర్చు చేయడం లేదని భావించి మార్పు చేస్తున్నట్టు పార్టీలో చర్చ జరుగుతోంది. చిలకలూరిపేటలో మంత్రి విడదల రజనిని గుంటూరు పశ్చిమకు మార్పు చేసి మూడునెలల క్రితం రాజేష్ నాయుడికి అవకాశం ఇచ్చారు. అయితే మంత్రి రజని ఆయనకు సహకరించడం లేదనే వాదనా ఉంది. గుంటూరుపశ్చిమ సీటు ఆశించిన మేయర్ కావటి మనోహర్ నాయుడ్ని ఇప్పుడు మూడు నెలల తరువాత చిలకలూరిపేటకు మార్చడం విడ్డూరంగా ఉందని వైసిపి నాయకులు వాపోతున్నారు. సహజంగా రాజకీయాల్లో నేను లోకల్ అనే నినాదం గెలిచే వారిని చూశామని కానీ అక్కడ నుంచి ఇక్కడికి, ఇక్కడ నుంచి ▶ 2లో

సిమెంటు ఫ్యాక్టరీ కార్మికుల ఆకలికేకల పాదయాత్ర

- ఇప్పటికే 150 మంది మరణించారని ఆవేదన
- 17న ఫ్యాక్టరీ భూముల్లోకి వెళ్లాలని నిర్ణయం
- పోరాటానికి సిపిఎం, సిపిఐ, ప్రజా సంఘాల మద్దతు





పాదయాత్ర చేస్తున్న కార్మికులు, నాయకులు, మాట్లాడుతున్న సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు

ప్రజాశక్తి-తాడేపల్లి

ఎసిసి సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు సోమవారం ఆకలికేకల పాదయాత్ర నిర్వహించారు. ఫ్యాక్టరీలోని యూనియన్ కార్యాలయం నుంచి తాడేపల్లి తహశీల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర సాగింది. ప్రభుత్వం తమకు న్యాయం చేయాలని, పాలకులు మారినా 30 ఏళ్లుగా కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదని పెద్దఎత్తున నినాదాలు చేశారు. నిరసనగా వచ్చిన వందలాది కార్మికులు ఎంఆర్ఓ కార్యాలయాన్ని దిగ్బంధనం చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సిమెంటు ఫ్యాక్టరీ యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్ అధ్యక్షత వహించారు. సిపిఎం ▶ 2లో

ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలి

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వం ఒత్తిడి తెస్తోందని విమర్శించారు. ప్రజల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఎస్‌బిఐ తక్షణమే ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు ఖాసింవలి, ఖాసిం షహీద్, నికల్సన్, కె.శ్రీనివాసరావు, బాషా, వెంకట్రావు, అక్బర్ పాల్గొన్నారు. పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట పట్టణం ఉరవకట్ట బ్రాంచ్ వద్ద నిరసనలో సిపిఎం జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ మాట్లాడారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టడానికి ఎన్నికల బ్లాడ్ల రూపంలో ఫండ్ తీసుకుందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో ఈ డబ్బును ఉపయోగించే బిజెపి మళ్లీ గెలవాలని చూస్తోందని, అందుకే ఆ వివరాలు బయటకు రాకుండా ఎస్‌బిఐపై ఒత్తిడి చేస్తోందని అన్నారు. అనంతరం బ్రాంచ్ మేనేజర్‌కు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు డి.శివకుమారి, శిలార్ మాసూద్, టి.పెద్దిరాజు, ఎం.ఆంజనేయులు, కె.నాగేశ్వరావు, వెంకటేశ్వరరాజు, దుర్గారావు పాల్గొన్నారు.

సిమెంటు ఫ్యాక్టరీ కార్మికుల ఆకలికేకల పాదయాత్ర

(మొదటి పేజీ తరువాయి)

సీనియర్ నాయకలు జొన్నా శివశంకరరావు, పట్టణ, రూరల్ రూరల్ కార్యదర్శులు బి.వెంకటేశ్వర్లు, డి.వెంకటరెడ్డి, సిపిఐ నాయకులు కంచర్ల కాశయ్య, ఎఐఎఫ్‌టియు నాయకులు ఆదినారాయణ, సిఐటియు నాయకులు వి.దుర్గారావు, ఎఐటియుసి టి.వెంకటయ్య, ఐఎఫ్‌టియు నాయకులు ఎం.చెన్నయ్య తదితరులు మాట్లాడారు. తాడేపల్లి కెసిసి సిమెంటు ఫ్యాక్టరీని 1993లో యాజమాన్యం అక్రమంగా లాకౌట్ ప్రకటించిందని, అప్పటి నుంచి ఇప్పటిదాకా కార్మికులు న్యాయపోరాటం, ప్రజాప్రతినిధులుకు రాయభారాలు, ప్రభుత్వాలకు విజ్ఞప్తులు చేసినా పరిష్కారం కాలేదని తెలిపారు. 550 రోజులు కార్మికులు దీక్షలు చేసినా ఫలించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు ఒక పద్ధతి ప్రకారం కంపెనీని మూసివేసి కార్మికవర్గానికి తీవ్ర ద్రోహం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. భూములమ్మి కార్మికులకు బకాయిలు చెల్లించాలని కోర్టు ఆదేశించినా అటు ప్రభుత్వాలు ఇటు అధికారులు పట్టించుకోలేదన్నారు. ఫ్యాక్టరీ మూతబడటంతో అనేక మందికి కార్మికులు నైపుణ్యం లేని పనులకు వెళ్లి సమస్యలు ఎదుర్కొంటున్నారని, 150 మంది కార్మికులు అర్ధాకలితో చనిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. పాలకవర్గ పార్టీలు అనుసరిస్తున్న నూతన ఆర్థిక విధానాలే కంపెనీ మూతబడటానికి కారణమన్నారు. ఇప్పటికైనా ఫ్యాక్టరీ భూముల్లో ఉన్న మిగులు భూములను అమ్మి డబ్బులిస్తారా? లేదా? అని ప్రశ్నించారు. వేల కోట్ల రూపాయల సిమెంటు ఫ్యాక్టరీ భూములను రూ.10 కోట్లకు ఎన్ఆంలైలకు కట్టబెట్టారని విమర్శించారు. ఇది చెల్లదని, ముందుగా కార్మికులకు బకాయిలు చెల్లించాలని కోర్టు ఆదేశించినా పట్టించుకోవడంలేదని మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 17న కార్మిక కుటుంబాలు తమకు చెందిన సిమెంటు ఫ్యాక్టరీ భూముల్లోకి వెళ్లాలని నిర్ణయించారు. సమస్య పరిష్కారమయ్యే వరకు అక్కడే పాకలు వేసుకుని ఉండాలని నిర్ణయించారు. కార్మికుల పోరాటానికి సిపిఎం, సిపిఐ ఇతర సంఘాల మద్దతు ఉంటుందన్నారు. కార్మికులకు న్యాయపరంగా చెందాల్సిన భూమిని కూడా కొంత మంది అక్రమించుకోవడం సిగ్గుచేటన్నారు. పాలకపార్టీలు ఎన్నికల సందర్భంగా ఓట్ల కోసం ఇళ్ల ముందుకు వస్తే సమస్య పరిష్కరించాలని నిలదీయడానికి కార్మికవర్గం సిద్ధమైందని చెప్పారు. కార్యక్రమంలో ఎం.శారద, లక్ష్మి, గోవిందమ్మ, ఎ.సుబ్బారావు, సాంబశివరావు, నాయక్ పాల్గొన్నారు.

పేట బరిలో మేయర్ కావటి?

(మొదటి పేజీ తరువాయి)

అక్కడికి మార్పులు జరగడం ఈసారి ఎన్నికల్లో విచిత్రంగా ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. గుంటూరు లోక్‌సభ అభ్యర్థిగా ఎంపిక చేసిన రోశయ్య ఇంకా చురుగ్గా ప్రచారంలోకి దిగలేదు. ఆయా నియోజక వర్గాల సమన్వయకర్తలతో ఆయనింకా పూర్తిగా ముఖా ముఖి సమావేశాలు జరగలేదు. ఆయన కొనసాగింపుపైనా అనుమానాలున్నాయి. ఇప్పటికే పలు నియోజక వర్గాలపై అస్పష్టత కొనసాగుతోంది. సత్తెనపల్లిలో మంత్రి అంబటి రాంబాబు కొనసాగుతారా? లేక మరొకరికి అవకాశం ఇస్తారా? అనే గందరగోళం నెలకొంది. మాజీ ఎంపి మోదుగుల వేణుగోపాలరెడ్డికి సత్తెనపల్లిలో అవకాశం ఇస్తారని తెలిసింది.

రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపిని ఓడించండి

ప్రజాశక్తి - వినుకొండ

రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపిని రానున్న ఎన్నికల్లో ప్రజలు ఓడించాలని సిపిఎం జిల్లా నాయకులు ఏపూరి గోపాలరావు సూచించారు. స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్‌లో సోమవారం జరిగిన సిపిఎం జనరల్ బాడీ సమావేశానికి పాలెపోగు ఆశీర్వాదం అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గోపాల్ రావు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇస్తానని, విభజన హామీలు అమలు చేస్తానని, రెవిన్యూ లోటు భర్తీ చేస్తానని ఇచ్చిన హామీలను అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్రానికి కీలకమైన పరిశ్రమ వేలాది మంది ఉపాధి పొందుతున్న విశాఖ ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరణ చేసేందుకు పూనుకోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్రానికి ద్రోహం చేసిన బిజెపితో అంటకాగుతున్న వైసిపి, టిడిపి, జనసేన పార్టీలను కూడా ఓడించాలని కోరారు. దేశ సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించి కొమ్ముకాస్తున్న బిజెపిని వ్యతిరేకిస్తూ ప్రజలు ఇండియా కూటమిని ఆదరించాలన్నారు. సమావేశంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కె.హనుమంత్ రెడ్డి, సిపిఎం టౌన్ కార్యదర్శి బొంకూరు వెంకటేశ్వరరావు, నాసర్ బి, రంజాన్ బి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏపూరి గోపాలరావు



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రైతు సంఘం నాయకులు

14న 'చలో ఢిల్లీ'కి మద్దతు తెలపండి

రైతుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ 540 రైతు సంఘాల ఆధ్వర్యంలో మార్చి 14వ తేదీ ఢిల్లీలో జరిగే భారీ బహిరంగ సభకు ప్రజలు మద్దతు తెలపాలని పల్నాడు జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి ఏపూరి గోపాలరావు కోరారు. సోమవారం స్థానిక పుతుంబాక వెంకటపతి భవన్‌లో కర పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి నాథన్ కమిటీ సిఫారసు ప్రకారం పంటలకు మద్దతు ధర చట్టం తేవాలని, మొదలైన డిమాండ్లు చేశారు. కనీస వేతనం 26,000 అమలు చేయాలని, ఉపాధి హామీకి కేంద్ర బడ్జెట్ లో రెండు లక్షల కోట్లు కేటాయించాలని మొదలైన డిమాండ్లు చేశారు. .కార్యక్రమంలో బి.వెంకటేశ్వరరావు, కె.హనుమంతరెడ్డి, నవీన్, నాసర్ బి, రంజాన్ బి, ఆశీర్వాదం, వెంకటేశ్వర్లు, ముని వెంకటేశ్వర్లు, వెంకటప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

కౌన్సిల్‌లో దాహం కేకలు

(మొదటి పేజీ తరువాయి)

ఉంచామని చెప్పారు. నగరంలో పాత ఆర్‌సిసి పైప్ లైన్ల స్థానంలో హెచ్‌డిపిఈ నూతన లైన్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, కొన్ని ప్రాంతాల్లో ఎపిఎండిపి లైన్లు వేయడం, ఇంటర్ కనెక్షన్ చేయకపోవడం వల్ల రెండు లైన్లలో సరఫరా జరుగగడం గుర్తించామని తెలిపారు. వార్డ్ సచివాలయాల వారిగా డబల్ లైన్లు గుర్తించి, వాటిని డమ్మీలు వేయించామన్నారు. అన్ని ప్రాంతాల్లో సమగ్ర తాగునీరు అందిస్తామని పేర్కొన్నారు.

మిగులు బడ్జెట్‌కు ఆమోదం

కౌన్సిల్ సమావేశం ప్రారంభం కాగానే తొలుత 2023-24 ఆర్థిక సంవత్సరానికి అంచనాల సవరణ బడ్జెట్‌ను, 2024-25 వార్షిక బడ్జెట్‌ను రూ.1497.14 కోట్ల అంచనాలతో ప్రవేశపెట్టారు. 2023-24 ఆర్థిక సంవత్సరం 634.56 కోట్ల ప్రారంభ నిల్వతో పాటు వార్షిక ఆదాయం రూ.612.62 కోట్లతో కలిసి రూ.1247.19 కోట్లతో కౌన్సిల్‌లో మేయర్ తరుఫున అధికారులు ప్రతిపాదించారు. రూ.578.62 కోట్లు ఖర్చులు పోగా, అంత్య నిల్వ రూ.669.56 కోట్లుగా చూపారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రారంభ నిల్వ రూ.669.56 కోట్లు ఉండగా, నగరపాలక సంస్థ సంవత్సరానికి సంబంధించిన ఆదాయం రూ.828.57 కోట్లు అంచనాతో రూ.1497.14 కోట్లతో నగరపాలక సంస్థ వార్షిక బడ్జెట్‌ను రూ.923.47 కోట్లు ఖర్చులు పోగా అంత్య నిల్వ 573.66 కోట్లు ఉంటుందని ప్రతిపాదనలో తెలిపారు. వార్షిక బడ్జెట్‌ను కౌన్సిల్ ఆమోదం తెలిపింది. మేయర్ మాట్లాడుతూ నగర సమగ్రాభివృద్ధికి దోహదపడేలా ఉందని, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, కార్పొరేటర్లు సూచనలు పరిగణలోకి తీసుకొని బడ్జెట్‌ని రూపొందించామన్నారు. ప్రతి ప్రాంతం సమగ్రగా అభివృద్ధి చెందేలా, ప్రతి ఒక్కరికి స్వచ్ఛమైన తాగునీరు, పారిశుధ్యం, ఆహ్లాదకరమైన వాతావారణం అందించేలా పార్కుల అభివృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు అధిక కేటాయింపులు చేశామన్నారు.

బడ్జెట్‌పై చర్చను ప్రారంభించిన లక్ష్మణరావు మాట్లాడుతూ నగర అభివృద్ధిలో కీలకమైన పలు అంశాలు బడ్జెట్‌లో లేవన్నారు. కూరగాయల మార్కెట్ నిర్మాణం ప్రస్తావన లేదన్నారు. శంకర్‌విలాస్ ఆర్‌వోబి, ఆర్‌యుబిలకు రూ.10 కోట్లు కేటాయించినా నిర్మాణం జరుగుతుందా? అనే సందేహం ఉందన్నారు. నార్ల వెంకటేశ్వరరావు ఆడిటోరియంకు గతేడాది రూ.5 కోట్లు కేటాయించి పైసా ఖర్చు చేయలేదని, ఈ ఏడాది రూ.2 కోట్లు కేటాయించారని అన్నారు. ఎర్ర చెరువులో కాంప్లెక్స్ నిర్మాణాలు ఎప్పుడు పూర్తవుతాయని ప్రశ్నించారు. నగర అభివృద్ధికి నిర్ధిష్టమైన ప్రతిపాదనలు లేవన్నారు. తాగునీటి సరఫరా కోసం కేటాయించిన బడ్జెట్ పూర్తిగా వెచ్చించాలని, నగరంలో ఎక్కడా సరఫరాలో సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.

ఎమ్మెల్సీ ఏసురత్నం మాట్లాడుతూ నగరంలో ఆర్‌యుబి, ఆర్‌వోబీలకు నగరపాలక సంస్థ బడ్జెట్‌లో నిధులు కేటాయించినా రైల్వే అధికారులతో సమన్వయ సమావేశాలు ఏర్పాటు చేయాలన్నారు. ఇన్నర్ రింగ్ రోడ్ పూర్తికి చర్యలు తీసుకోవాలన్నారు. ఎమ్మెల్యే ముస్తఫా మాట్లాడుతూ నగర శివారు ప్రాంతాల్లో సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఎమ్మెల్యేగా తనకు ఇదే చివరి సమావేశం అని భవిష్యత్తులో తాను కౌన్సిల్‌కు రాలేనని చెప్పారు. ఎమ్మెల్యే గిరిధర్ మాట్లాడుతూ మూడేళ్లలో రూ.400 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్లు వనమా బాలవజ్రబాబు, షేక్ సజీల, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మి, డిప్యూటీ కమిషనర్లు సిహెచ్.శ్రీనివాస్, వెంకట లక్ష్మి, ఎక్జామినర్ ఆఫ్ అకౌంట్స్ నాగశ్రీనివాస్, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, సిఎంఓహెచ్ డాక్టర్ ఆషా, కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No. 18/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Shaik Meeravali & Others
... Respondents/Opponents

To,
Respondents/Opponents No.1)
Shaik Meeravali S/o Shaik Shaik Nabee, HIG55,APHB Colony,Near Maseed, Guntur, Guntur (Dis).
No.2) Parisineti Uday kiran Kumar S/o Baburao, D.no:12-166/A, Koteswaranagar, Narasaraopet, Palnadu (Dist).

పై నెంబర్ పిటిషన్ నందు 1 వ,మరియు 2వ రెస్పాండెంట్లు అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

ఇట్లు.
P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.124/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Nandipati Ravindra Kumar, And Others
... Respondents/Opponents

To,
Respondents/Opponents No.2)
Dakoji Sri Ramarao (age 59y),
S/o Basava Sankara Rao,Occ:LFL H.M D.No:4-15-46/4a, BharathPet, Rama Buildings, Guntur, Guntur (Dist).

పై నెంబర్ పిటిషన్ నందు 2వ రెస్పాండెంట్ అయిన నీకు పై పిటిషన్ లో కోర్టు నుండి నోటీసులు మీకు పంపియున్నను తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడము ఏమనగా పై పిటిషన్ లో నీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలు ఉంటే తెలుపుకొన వలసినది. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.110/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Velagapudi Sirisha & Others
... Respondents/Opponents.

To,
Respondents/Opponents No.3)
Gompa Rambabu (age 55y)
S/o Samudralu, Occ:L.V.Driver, Kolanukonda, Guntur-522502.

పై నెంబర్ పిటిషన్ నందు 3 వ రెస్పాండెంట్ అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET

లోకేష్‌పై అవాకులు చవాకులు తగదు

ప్రజాశక్తి -కారంపూడి

మాజీ మంత్రి, నరసరావుపేట పార్లమెంట్ వైసీపీ అభ్యర్థి అనిల్ కుమార్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలని జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి గోళ్ల. సురేష్ యాదవ్ హెచ్చరించారు. ఆదివారం అద్దంకి లో జరిగిన సిద్ధం సభలో తమ యువ నేత నారా. లోకేష్ గురించి అవాకులు, చెవాకులు మాట్లా డిన అనిల్ కుమార్ కు ప్రజలు బుద్ధి చెప్పే రోజు దగ్గర లోనే ఉందని అన్నారు.

పేదలకు ఉచితంగా వైద్యచికిత్సలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మాజీ మంత్రి రావెల కిషోర్‌బాబు జన్మదిన వేడుకలు స్థానిక శ్రీనివాసరావుపేటలో సోమవారం ఘనంగా జరిగాయి. తన అభిమానులతో కలసి కేక్ కట్ చేశారు. పలువురు నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన నివాసం సమీపంలో ఖాళీ మైదానం లో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. నగరంలోని వివిధ ఆస్పత్రులకు చెందిన వైద్యులు పేద ప్రజలకు చికిత్సలు, పరీక్షలుచేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. జగనన్న సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ విధానం ద్వారా ఇంటి వద్దకే వైద్య సేవలు అందించారన్నారు. తాను కూడా తన జన్మదినం సందర్భంగా పేదలకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ఈ శిబిరం ఏర్పాటు చేశానని తెలిపారు. కోస్టల్ కేర్ ఆస్పత్రి నిర్వాహకులు ఉచితంగా మందులు అందించారు.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.13/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
1)Veera Geetha, And Others
... Respondents/Opponents

To,
Respondents/Opponents No.1
Veera Geetha (age 35y),
W/o Venkata madhusudhana Rao, H.no:9-7-37 Railpet, 4th Lane, kothapet, Guntur, Guntur (Dist).
No.2) Kasavajjala Nagamunisi varama Deekshitulu S/o Subbaiah, D.no:4-5-4/8B, Mahabharatam Nagar, 2nd Lane,Guntur.

పై నెంబర్ పిటిషన్ నందు 1 వ,మరియు 2వ రెస్పాండెంట్ లు అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.118/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Kotagiri Bhaskara Chari, And Others
... Respondents/Opponents.

To,
Respondents/Opponents No.4)
Sadhupati Ramakoteswara Rao (age 49y)
S/o Chinnakillaiah, Occ: School Assistant, D.No:19-145-2, T N Nagar, Rajupalem Mandal, Nemalapuri, Palnadu (Dist)-522413.

పై నెంబర్ పిటిషన్ నందు 4 వ రెస్పాండెంట్ అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.116/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Nandipati Ravindra Kumar, & Others
... Respondents/Opponents

To,
Respondents/Opponents No.4
Sadupati Ramakoteswara Rao,
S/o Chinnakillaiah, D.No:19-145-2, T.N Nagar, Rajupalem Mandal, Nemalapuri, Pathuru, Chowdamma Temple Road, Palnadu (Dist).

పై నెంబర్ పిటిషన్ నందు 4వ రెస్పాండెంట్ అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.113/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Guggilam Vigneswara Rao, & Others
... Respondents/Opponents

To,
Respondents/Opponents No.1)
Guggilam Vigneswara Rao (age 56y),
S/o Upendra Rao, D.no:3-6-32/19/4/5, Pathuru, Chowdamma Temple Road, Opp: Murthy U.P School, Narasaraopet, Palnadu (Dist).
No.2) Guggilam Malleswari (age51y)
W/o Vigneswara Rao, D.no:3-6-32/19/4/5, Pathuru, Chowdamma Temple Road, Opp: Murthy U.P School, Narasaraopet, Palnadu (Dist).

పై నెంబర్ పిటిషన్ నందు 1 వ మరియు 2వ రెస్పాండెంట్ లు అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.115/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Guggilam Vigneswara Rao, & Others
... Respondents/Opponents

To,
Respondents/Opponents No.1
Guggilam Vigneswara Rao (age 56y),
S/o Upendra Rao, D.no:3-6-32/19/4/5, Pathuru, Chowdamma Temple Road, Opp: Murthy U.P School, Narasaraopet, Palnadu (Dist).
No.2) Guggilam Malleswari (age51y)
W/o Vigneswara Rao, D.no:3-6-32/19/4/5, Pathuru,Chowdamma Temple Road, Opp: Murthy U.P School, Narasaraopet, Palnadu (Dist).

పై నెంబర్ పిటిషన్ నందు 1 వ,మరియు 2వ రెస్పాండెంట్ లు అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.117/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Guggilam Vigneswara Rao, & Others
... Respondents/Opponents

To,
Respondents/Opponents No.1)
Guggilam Vigneswara Rao (age 56y),
S/o Upendra Rao, D.no:3-6-32/19/4/5, Pathuru, Chowdamma Temple Road, Opp: Murthy U.P School, Narasaraopet, Palnadu (Dist).
No.2) Guggilam Malleswari (age51y)
W/o Vigneswara Rao, D.no:3-6-32/19/4/5, Pathuru,Chowdamma Temple Road, Opp: Murthy U.P School, Narasaraopet, Palnadu (Dist).

పై నెంబర్ పిటిషన్ నందు 1 వ,మరియు 2వ రెస్పాండెంట్ లు అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.123/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Shaik Dastagiri, And Others
... Respondents/Opponents

To,
Respondents/Opponents No.1)
Shaik Dastaguri (age 56y),
S/o Saida, Occ: Bussiness, D.No:7-17 316/10,Sri Nagar,7/7, Guntur-522002.
No.2) Ayodhya Naga Bhushanam(age 49y) S/o Sambaiah,Occ:S.G.T, D.No:3-153, Masid Steet,Kollipara, Guntur-522304.
No.3) Dakoji Sriramarao (age59y)
S/o Basava Sankara Rao,Occ:LFL H.M, D.NO:4-15-46/4A, Bharathpet, Rama buildings, Guntur (City), Guntur-522002.

పై నెంబర్ పిటిషన్ నందు 1, 2 మరియు 3వ రెస్పాండెంట్ లు అయిన మీకు మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.17/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Panguluri Vijay Kumar, And Others
... Respondents/Opponents.

To,
Respondents/Opponents No.2)
Karra Venkata Srinivasarao (age 43y)
S/o Venkateswara Rao,Occ:L.M, D.No:12-12-35/3,Prakash Nagar, Near 60 Feet Road, Narasaraopet, Palnadu Dist.522601.
No.4) Boddu Srinivasa Rao(age 51y) S/o Lakshmaiah, Occ:S.G.T, D.No:11-5-36/1B, Raghuram Nagar, Pragathi School Road, 1st Ward, Sattenapalli, Palnadu Dist.522403.

పై నెంబర్ పిటిషన్ నందు 2 మరియు 4 వ రెస్పాండెంట్లు అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.14/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Guggilam Vigneswara Rao, And Others
... Respondents/Opponents

To,
Respondents/Opponents No.1
Guggilam Vigneswara Rao (age 56y),
S/o Upendra Rao, D.no:3-6-32/19/4/5, Pathuru,Chowdamma Temple Road, Opp: Murthy U.P School, Narasaraopet, Palnadu (Dist).
No.2) Guggilam Malleswari (age51y)W/o Vigneswara Rao, D.no:3-6-32/19/4/5, Pathuru,Chowdamma Temple Road, Opp: Murthy U.P School, Narasaraopet, Palnadu (Dist).

పై నెంబర్ పిటిషన్ నందు 1 వ,మరియు 2వ రెస్పాండెంట్ లు అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET.

BEFORE THE HONOURABLE DEPUTY REGISTRAR OF CHIT'S AT NARASARAOPET.
Dispute No.122/2023

Between:-
M/S LAKSHMI TULASI CHIT FUND PVT LTD. NARASARAOPET, REP BY ITS FORE MAN/BRANCH MANAGER.
... Petitioner/Disputant
AND
Velagapudi Sirisha, And Others
... Respondents/Opponents

To,
Respondents/Opponents No.3)
Kasavajjala Naga muni siva ramadeekshitulu, (age 53y), S/o Chenchu Subbaiah, Occ: Senior Assistant, D.No:4-5-31/C, Vidya Nagar,1st lane, Opp: Indra prasta Buildings, Guntur-522007.
No.4) Syed Ghouse (age 54y),
S/o Khasim, Occ: Junior Assistant, D.No:16-5-280/1,Siddartha Nagar, 3rd lane, Pattabhipuram, Guntur-522006.

పై నెంబర్ పిటిషన్ నందు 3 మరియు 4 వ రెస్పాండెంట్లు అయిన మీకు పై పిటిషన్ లో శ్రీ కోర్టు వారి ద్వారా పలుమార్లు నోటీసులు పంపిననూ మీరు తీసుకోనందున ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది ఏమనగా పై పిటిషన్ లో మీకు ఏమైనా ఆక్షేపణలు ఉన్న ఎడల ది.16-03-2024 న ఉదయం 10:30 గం.ని లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా కానీ లేదా మీ వకీలు ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమున తీర్మానించబడును.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులు మేరకు.

P.Chakrapani,
Advocate for Petitioner/Disputant
NARASARAOPET



ఎస్‌బిఐల ఎదుట సిపిఎం నిరసన

ప్రజాశక్తి - చిలకలూరిపేట

ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, గత నాలుగేళ్లలో అమ్మిన బాండ్లు, వాటిని కొన్నవారి పూర్తి వివరాలను ఎన్నికల సంఘానికి మార్చి 6వ తేదీలోగా బ్యాంక్ అందించాలని సుప్రీంకోర్టు ఆదేశించినా ఎస్‌బిఐ తాత్సారం చేయడం దారుణమని సిపిఎం పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు అన్నారు. ఆ పార్టీ పిలుపు మేరకు స్థానిక ఎన్‌ఆర్‌టి సెంటర్ వద్దగల ఎస్‌బిఐ బ్యాంక్ ఎదుట సోమవారం నిరసన తెలిపారు. అనంతరం మేనేజర్ రాజశేఖర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎన్నికల బాండ్ల పూర్తి వివరాలను వెంటనే ఎన్నికల సంఘానికి అందజేయాలని డిమాండ్ చేశారు. ఆ వివరాలను వెల్లడించడానికి బదులు మరో 116 రోజులు అదనపు గడువు కావాలని కోర్టును ఆశ్రయించడం సరికాదన్నారు. బ్యాంకు కార్యకలాపాలన్నీ డిజిటలైజ్ చేసిన ఎస్బీఐ ఎన్నికల బాండ్లకు వివరాలను ఇవ్వలేదా? అని ప్రశ్నించారు. బిజెపి ఒత్తిళ్లతోనే ఇలా వ్యవహరిస్తోందని విమర్శించారు. కార్యక్రమంలో టి.ప్రతాపరెడ్డి, పి.భారతి, ఎస్.లూథర్, ఎస్.బాబు, పి.రాజు, బి.నాగేశ్వరరావు, అచ్చిరెడ్డి, బి.కోటనాయక్, పి.సుబ్బారావు, రాజు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



ప్రజాశక్తి - యడ్లపాడు

మండల కేంద్రమైన యడ్లపాడులోని ఎస్‌బిఐ వద్ద సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. నాయకులు ఎన్.కాళిదాసు, కె.రోశయ్య, ఎం.సీతారామయ్య, ఎం.రామారావు, సిహెచ్ నాగేశ్వరరావు, జె.శంకరరావు, పి.సాంబశివరావు, జి.హరిబాబు, పి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సాతులూరులో ఎన్ఎస్ఎస్ క్యాంప్

ప్రజాశక్తి - నాదెండ్ల

తిరుమల ఇంజినీరింగ్ కాలేజీ ఎన్ఎస్ఎస్ విద్యార్థులు మండలంలోని సాతులూరులో సోమవారం ప్రత్యేక క్యాంప్ ప్రారంభించారు. మొదటి రోజు విద్యార్థులతో ట్రాఫిక్ అవేర్నెస్ ర్యాలీ నిర్వహించారు. 16 తేదీ వరకు పాఠశాలలో డ్రాప్ అవుట్, స్వచ్ఛభారత్, మొక్కలు నాటడం, కంప్యూటర్‌పై అవగాహన తదితర కార్యక్రమాలు చేపడతామని కాలేజీ కరస్పాండెంట్ రావెల సత్యనారాయణ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ ఎం.శోభారాణి, పంచాయతీ కార్యదర్శి రాఘవయ్య, కళాశాల ప్రోగ్రాం ఆఫీసర్ డి.హనుమంతరావు క్రాంతికుమార్ పాల్గొన్నారు



బిజెపిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఓడించాలి

- లేకుంటే దేశం మరింత ప్రమాదంలో పడుతుంది
- సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి - నరసరావుపేట

ప్రజా వ్యతిరేక విధానాల అవలంబిస్తున్న బిజెపి, దానికి వంత పాడుతున్న రాష్ట్రంలోని టిడిపి, జనసేన, నిరంకుశ వైసిపిని ఓడించాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు ఆ పార్టీ నరసరావుపేట నియోజకవర్గ విస్తృత సమావేశం సోమవారం పట్టణంలోని కోటప్పకొండ రోడ్డులోని సిపిఎం కార్యాలయంలో జరిగింది. సమావేశానికి సిపిఎం పట్టణ కార్యదర్శి సిలార్ మసూద్ అధ్యక్షత వహించగా విజయ్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం, ప్రజాస్వామ్యం రక్షించబడాలంటే బిజెపి లాంటి మతతత్వ పార్టీ, తానికి వత్తాసుగా నిలుస్తున్న పార్టీలను ఓడించాల్సిన అవసరం ఉందన్నారు. బిజెపి బలపడితే రాజ్యాంగానే మార్చాలని చూస్తోందని, నిరంకుశ పాలన దిశగా దేశాన్ని బిజెపి తీసుకెళ్తోందని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికే ప్రశ్నించే వారిపై కేసులు బనాయించడం, దేశద్రోహం పేరుతో నిర్బంధించడం చేస్తోందని, ప్రశ్నించేవారి గొంతులు నొక్కుతోందని విమర్శించారు. మీడియాపైనా ఆంక్షలు విధిస్తోందన్నారు. ఈ చర్యలన్నీ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమేనని అన్నారు. బిజెపి లాంటి నియంతత్వ మతతత్వ పార్టీ మరొక్కసారి అధికారంలోకి వస్తే రాబోయే రోజుల్లో భారతదేశం తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లో ఈ ఎన్నికల్లో బిజెపి పార్టీని ఓడించేలా లౌకిక, ప్రజాస్వామ్య శక్తులన్నీ ఏకం కావాలని పిలుపునిచ్చారు. దేశంలోని అధికార వ్యవస్థలన్నింటినీ నాశనం చేస్తూ తన రాజకీయ అవసరాలకు వీలుగా బిజెపి వాడుకుంటోందని, చివరికి ఎన్నికల సంఘాన్ని కూడా ఆదే తరహాలో ఉపయోగిస్తోందని అన్నారు. ఎన్నికల్లో పారదర్శకత లోపించిందని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను సైతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాశనం చేసిందని, ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కారుచవగ్గా అమ్ముతోందని మండిపడ్డారు. మరోవపు కీలకమైన వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తోందని, రైతులు బతకలేని పరిస్థితులను కల్పిస్తోందని అన్నారు. బిజెపి విధానాలతో రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం పెరిగిందన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్‌లు తెచ్చిందని, సామాన్యులపై పన్నుల, ధరల భారం మోపిందని, నిత్యావసరాల ధరలు విపరీతంగా పెరిగినా పట్టించుకోవడం లేదని అన్నారు. దేశానికి ప్రమాదంగా పరిణమించిన బిజెపిని రానున్న ఎన్నికల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ ఓడించాలని, అందుకు ప్రజలంతా ఏకమవ్వాలని కోరారు. సమావేశంలో నాయకులు డి.శివకుమారి, టి.పెద్దిరాజు, ఎం.ఆంజనేయులు, కె.నాగేశ్వరరావు, వెంకటేశ్వరరాజు, దుర్గారావు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న గుంటూరు విజయ్‌కుమార్

భూ వివాదాలపై అధికంగా ఫిర్యాదులు



ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని అధికారులను పల్నాడు జిల్లా జెసి శ్యామ్‌ప్రసాద్ ఆదేశించారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన 'జగనన్నకు చెబుదాం' కార్యక్రమంలో ప్రజల నుండి 85 అర్జీలను జెసితోపాటు డిఆర్‌ఒ వినాయకం, పులిచింతల ప్రత్యేకాధికారి శ్రీరాములు స్వీకరించారు. అర్జీదారులకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నిర్వాహకులు భోజనాన్ని సమకూర్చారు.



మాకు రావాల్సిన ఇంటిని మరొకరికి..

టిడ్కో గృహం కోసం 2017లో తన భర్త కొండెబోయిన సుబ్బరామయ్య పేరిట రూ.50 వేలు చెల్లించగా సంబంధిత అధికారులు బి-5లో మంజూరు చేశారని 2021లో తన భర్త సుబ్బారామయ్య గుండెపోటుతో మృతి చెందినానంతరం తన పేరిట రావాల్సిన ఇంటిని మరొకరికి మంజూరు చేసి మున్సిపల్ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని చిలకలూరిపేట పట్టణానికి చెందిన కొండెబోయిన సునీత తన కుమార్తెతో కలిసి వచ్చి ఫిర్యాదు చేశారు.

బీమా సొమ్ము ఇవ్వడం లేదు



తన భర్త వంగల కోటేశ్వరరావు రెండేళ్ల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా ప్రభుత్వం నుండి రావాల్సిన వైఎస్ ఆర్ సహజ మరణ బీమా అందజేసి ఆదుకోవాలని ఈపూరు మండలం వని కుంటకు చెందిన కోటేశ్వరమ్మ విన్నవించారు. బీమా సొమ్ము కోసం రెండేళ్ల నుండి సంబంధిత శాఖ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదని వాపోయారు.

నకిలీ పత్రాలు సృష్టించి పొలం అమ్మేశారు..



తన భర్త అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని భర్త సోదరుడు నాగరాజు, తల్లి రామాంజమ్మ కలిసి వారసత్వంగా తన భర్తకు రావాల్సిన 1.25 ఎకరాల పొలాన్ని మరొకరికి విక్రయించేందుకు ఒప్పందం చేసుకున్నారని అచ్చంపేటకు చెందిన ఐలం త్రివేణి ఫిర్యాదు చేశారు. తన పేరిట ఉన్న పొలాన్ని అమ్మేహక్కు వారికి ఎలా ఉంటుందని, దీనిపై విచారణ జరిపి ఒప్పందాన్ని రద్దు చేయాలని కోరారు. భూమి విక్రయం కోసం నకిలీ పత్రాలు సృష్టించిన రెవెన్యూ అధికారులపైనా చర్యలు తీసుకోవాలని కోరారు.

అటవీ భూమికి హక్కులు కల్పించాలని వినతి



ఎనిమిదేళ్ల నుండి గ్రామ శివారులో ఉన్న మూడెకరాల అటవీ భూమిని బాగు చేసుకొని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని, ఆ భూమిపై హక్కులు కల్పించి ఆదుకోవాలని మాచర్ల మండలం ఆత్మకూరుకు చెందిన కొమ్ము మాణిక్యం విన్నవించారు. తనతోపాటు అటవీ భూమిని బాగు చేసుకుని సాగు చేసుకుంటున్న కొందరికి హక్కు పత్రాలు ఇచ్చినా తనకు మాత్రం ఇవ్వడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు.

మా భూమిపై మాకే హక్కు లేదంటున్నారు



ఎన్నో ఏళ్ల క్రితం రిటైర్డ్ ఆర్మీ వ్యక్తికి ఇచ్చిన పొలాన్ని వారి కుటుంబీకులు సాగు చేసుకుంటున్నారని, దాన్ని 1980లో తన తండ్రి కొనుగోలు చేయగా ఆ భూమికి కాలక్రమేణా తనకు హక్కులు వచ్చాయని అమరావతి మండలం కర్లపూడికి చెందిన కొయ్యలమూడి రవి తెలిపారు. అయితే ఆ భూమి 22 ఎ యాక్ట్ కింద చేరిందని, ఆ భూమిపై హక్కులుండవంటూ రెవెన్యూ అధికారులు ఇబ్బంది పెడుతున్నారని వాపోయారు. ఇదేమని ప్రశ్నిస్తే ఎవరికి చెప్పుకుంటావో చెప్పుకో.. అని తహశీల్దార్, డిప్యూటీ తహశీల్దార్ నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని తెలిపారు. తన భూమిని 22 ఎ యాక్ట్ కింద తొలగించి తనకు దక్కేలా చేయాలని కోరారు.

వెబ్‌ల్యాండ్‌లో పేరు మార్చారు



కోర్టు వివాదంలో ఉన్న 4.8 ఎకరాలను నాదెండ్ల మండలం వీఆర్వో చైతన్య, ఆర్ఐ జోక్యం చేసుకొని తన పేరిట ఉన్న పొలాన్ని వెబ్‌ల్యాండ్‌లో తొలగించి చిరుమామిళ్లకు చెందిన ఘట్టమనేని శివనాగేశ్వరరావు, కావూరి శివ పేరుతో నమోదు చేశారని నాదెండ్లకు చెందిన పాములపాటి వెంకట శివ ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చేపట్టి తమకు న్యాయం చేయాలని కోరారు.

గ్రామకంఠాన్ని ఆక్రమించారు



నాదెండ్ల మండలం గణపవరంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో ఉన్న గ్రామ కంఠానికి చెందిన 216, 232 సర్వే నంబర్లలో గల 30 సెంట్లు స్థలాన్ని గ్రామానికి చెందిన కొందరు కబ్జా చేసి భవనాలు నిర్మించారని, ప్రస్తుతం నిర్వహిస్తున్న పాఠశాలకు క్రీడా ప్రాంగణం లేదని గణపవరానికి చెందిన ఆవుల సాంబశివరావు ఫిర్యాదు చేశారు. ఆక్రమణదారుల్లో ఉన్న భూమిని విడిపించాలని రెవెన్యూ అధికారులకు పలుమార్లు విన్నవించినా స్పందించడం లేదని చెప్పారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు కల్పించుకోవాలని వినతిపత్రంలో సాంబశివరావు పేర్కొన్నారు.

దొడ్డిదారిన అధికారం పొందడానికే ఎన్నికల బాండ్లు

వివరాలు బయట పెట్టాలని సిపిఎం ఆధ్వర్యంలో బ్యాంకుల ముందు ధర్నాలు - అధికారులకు వినతి పత్రాలు

ప్రజాశక్తి-తాడేపల్లి :కేంద్రంలో దొడ్డిదారిన అధికారం పొందడానికే బిజెపి ఎన్నికల బాండ్లని సిపిఎం సీనియర్ నాయకులు జొన్నా శివశంకరరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం తాడేపల్లి బైపాస్‌రోడ్డులోని ఎస్‌బిఐ ముందు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ బిజెపి పెద్దఎత్తున అక్రమమార్గంలో నిధులు పోగేసుకుని ఎమ్మెల్యేలను కొనుగోలు చేయడానికి ఎన్నికైన రాష్ట్ర ప్రభుత్వాలను పడగొట్టడానికి ఆ డబ్బును వినియోగిస్తుందని విమర్శించారు. 12వ తేదీ మంగళవారం లోగా ఎన్నికల బాండ్ల వివరాలు వెల్లడించాలని ఎస్‌బిఐని సుప్రీం కోర్టు ఆదేశించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, నాయకులు కొట్టె కరుణాకరరావు, కె.మేరి, ఎ.రాంబాబు, ఎ.రంగరావు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం తాడేపల్లి ఎస్‌బిఐ బ్రాంచి మేనేజర్‌కు వినతిపత్రం అందజేశారు.

ప్రజాశక్తి - మంగళగిరి :ఎన్నికల బాండ్ల వివరాలు బయట పెట్టాలని డిమాండ్ చేస్తూ సిపిఎం మంగళగిరి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో గౌతమ్ బుద్ధ రోడ్డు వద్ద గల స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్, సిపిఎం సీనియర్ నాయకులు పి బాలకృష్ణ, పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వివి జవహర్లాల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి దుగ్గిరాల : స్థానిక ఎస్ బి ఐ వద్దా సిపిఎం ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఈమని అప్పారావు ప్రనసంగించారు. కార్యక్రమంలో నాయకులు జెట్టి బాలరాజు, ఎన్ యోగేశ్వర రావు వై బ్రహ్మేశ్వర రావు భీమవరపు అమ్మిరెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి తెనాలిరూరల్



తెనాలిలో స్థానిక ఎస్‌బిఐ రీజినల్ మేనేజర్ కార్యాలయంలో మేనేజర్ కు పార్టీ డివిజన్ కార్యదర్శి కొల్లిపర బాబు ప్రసాద్ నాయకులు షేక్ హుస్సేన్ వలి, కె. రవికుమార్, కోగంటి భాస్కర చంద్ వినతి పత్రం అందజేశారు.

.ప్రజాశక్తి-తుళ్లూరు : సిపిఎం రాజధాని కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాజధాని ప్రాంతం మందడంలోని ఎస్ బి ఐ ఎదుట సిపిఎం నిరసన తెలిపింది. ఈ సందర్భంగా సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం రవి ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ నాయకులు ఎం భాగ్యరాజు,గడ్డం కష్ణ, కుంభా ఆంజనేయులు, నండూరి శ్రీరామమూర్తి, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



తాడేపల్లిలో



ఫిరంగిపురంలో వినతి



చేబ్రోలులో



తుళ్లూరులో



దుగ్గిరాలలో



మంగళగిరిలో



ఆత్మకూరులో



పెదకాకానిలో



పెదనందిపాడులో



ప్రజాశక్తి - చేబ్రోలు : చేబ్రోలు లో ఎస్బిఐ కార్యాలయం ముందు ధర్నాలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దండా లక్ష్మీనారాయణ ప్రసంగించారు. కార్యక్రమంలో నాయకులు ఆదిశేషు, చౌడయ్య, హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

ఫిరంగిపురం: సిపిఎం ఫిరంగిపురం మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఎస్‌బిఐ బ్యాంకు ముందు నిరసన తెలియజేసి, మేనేజర్‌కి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై నేతాజీ, నాయకులు షేక్ మస్తాన్వలి, జి వెంకటేశ్వర్లు సిహెచ్ వెంకటేశ్వర్లు వై బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.


ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : ఆత్మకూరు గణపతి నగరంలోని ఎస్.బి.ఐ వద్ద ఆత్మకూరు సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు పిల్లలమర్రి బాలకృష్ణ ప్రసంగించారు. కార్యక్రమంలో సిపిఎం శాఖా కార్యదర్శి వుద్దంటి దుర్గారావు, డోకిపర్తి రామారావు,చిట్టేల సీతారామాంజనేయులు, బిత్రారాంబాబు,గడ్డం అజయ్ కుమార్,దేపూరు పద్మనాభ శర్మ, వెంగళ రామారావు, వద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ : పెదనంది పాడు ఎస్.బి.ఐ. వద్ద సి.పి.ఎం.పెదనందిపాడు మండల శాఖ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టింది. ఈ సందర్భంగా మండల కార్యదర్శి దొప్పలపూడి రమేష్ బాబు ప్రసం గించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కందుల శ్రీనివాసరావు, జంపని రామారావు, ముద్దన వెంకటేశ్వర్లు, ఫణిదపు భువనేశ్వరి, మర్రి లక్ష్మి, ఎన్.సుబాని సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

సమస్య పరిష్కరించకుంటే ఉద్యమం ఉధృతం

ప్రజాశక్తి - దుగ్గిరాల

శుభం మహే శ్వరి కోల్డ్ స్టోరేజ్‌లో పసుపు పెట్టి నష్టపోయిన రైతుల సమస్యను పరి ష్కరించకపోతే ఉద్యమాన్ని తీవ్ర స్థాయికి తీసుకు వెళ్తామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఈమని అప్పారావు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. గత 11 రోజులుగా స్థానిక తాసిల్దార్ కార్యాలయం వద్ద నష్టపోయిన రైతులు నిర్వహిస్తున్న రిలే నిరాహార దీక్ష శిబిరాన్ని సోమవారం ఆయన ప్రారంభించి ప్రసంగించారు. ప్రమాదం జరిగి 53 రోజులు అయినప్పటికీ ఇంతవరకు వివరాలు తెలపలేదన్నారు. ప్రభుత్వం నుండి ఎటువంటి స్పందన లేదని, యజమాని ఉలుకు పలుకు లేకపోవడంతో



ఎమ్మెల్యే ఆర్కే, ఎమ్మెల్సీ మురుగుడుకు వినతి పత్రం ఇస్తున్న రైతులు, నాయకులు

నష్టపరిహారం విషయం తేలక గ్రామీణ ప్రాంతాల్లో రుణాలు తీర్చే దారిలేక రైతులు ఆత్మహత్యలు చేసుకుని పరిస్థితి ఏర్పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి నష్టపరిహారం వెంటనే చెల్లించాలని, యజమానిపై సివిల్, క్రిమినల్ కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. విచారణ కమిటీ వేసినప్పటికీ బీమా వివరాలు, సరుకు వివరాలు ఇంతవరకు తెలియలేద న్నారు. అధికారులకు, ప్రజా ప్రతినిధులకు వినతి పత్రాలు ఇచ్చినప్పటికీ యజమానిపై కేసు నమోదు చేయలేదన్నారు. రైతుల సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డికి, ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు కు వినతి పత్రాలు ఇచ్చారు. రైతులకు నష్టపరిహారం చెల్లించేందుకు కృషి చేస్తామని, కోర్టుకు వెళ్ళమని వారు సలహా ఇచ్చినట్లుగా తెలిపారు. అటువైపు కూడా ఆలోచిస్తామని అప్పారావు తెలిపారు. కార్యక్రమంలో కమిటీ కోఆర్డినేటర్ వేములపల్లి వెంకటరామయ్య, రైతులు నాదెండ్ల చంద్రశేఖర్, సురేంద్ర, దేవభక్తుని నాగబసవయ్య, గుల్లపల్లి వెంకట సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

మెదడు పనితీరును భాష మెరుగు పరుస్తుంది

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్ :మనిషి మనిషికీ వారధి భాష అయినప్పటికీ ఆంగ్లభాష పలికే విధానం వలన మెదడు పనితీరు మెరుగు పడుతుందని కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ ఛాన్సలర్ డాక్టర్ కెఎస్. జగన్నాధరావు అన్నారు. సోమవారం వర్శిటీలోని ఆంగ్ల విభాగం అద్వర్యంలో రెండు రోజుల ఆంగ్ల భాషా సదస్సుకు ముఖ్య అతిథిగా ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సును ప్రారంభించారు. అనంతరం ప్రసంగించారు. భాష అనేది బ్రెయిన్ యాక్టివిటీ అని, ఆంగ్ల భాష అన్ని పాఠ్యాంశాలకు కేంద్రంగా నిలుస్తుంద న్నారు. ఆంగ్ల భాష విభాగాధిపతి డాక్టర్ కె వి దివ్య మాట్లాడుతూ రెండు రోజులల పాటు జరుగుతున్న అంతర్జాతీయ సదస్సుకు దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి విద్యావేత్తలు, భాషా పరిశోధకులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారని అన్నారు. అనంతరం ఆంగ్ల భాష పైన భాషా శాస్త్ర వేత్తలు జరిపిన వివిద రకాల పరిశోధనా పత్రాలను ప్రచురించారని అన్నారు. అందులో బాగంగా సుమారు 100 మంది పరిశోధకులు పత్రాలను సమర్పించారని తెలిపారు. కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్ధసారధివర్మ,సదస్సు కన్వీనర్ డాక్టర్ కె కె సునాలిని, డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,డాక్టర్ కల్పనా పురోహిత్ తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలల్లో మధ్యాహ్నం వరకే తరగతులు

ప్రజాశక్తి-గుంటూరు : పాఠశాల విద్య కమిషనర్ ఆదేశాల మేరకు రంజాన్ నెల పురస్కరించుకొని ఈనెల 12వ తేదీ నుండి ఏప్రిల్ 10వ తేదీ వరకూ ఉర్దూ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు, ఉర్దూ మీడియం టైట్‌లో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 1.30 గంటల వరకూ పాఠశాలలు నిర్వహించాలని జిల్లా విద్యాశాఖ అధికారి పి.శైలజ ఒక సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.



పొత్తూరులో కళ్లం కాలేజి ఎన్‌ఎస్‌ఎస్ సేవా శిబిరం

ప్రజాశక్తి-గుంటూరు :గుంటూరు రూరల్ మండలంలోని పొత్తూరులో కళ్లం ఇంజినీరింగ్ కాలేజి ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు ప్రత్యేక శిబిరం ప్రారంభించారు. కళాశాల దత్తత గ్రామమైన పొత్తూరులో సుమారు 80 మంది విద్యార్థులు ఏడు రోజులపాటు వివిధ సేవా కార్యక్రమాలు చేపడతారని కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎం.ఉమాశంకర్‌రెడ్డి తెలిపారు. మొక్కల పెంపకం, పొలాల్లో పురుగు మందుల గురించి, సైబర్ నేరాలు, ఓటు ఆవశ్యకత గురించి గ్రామంలో అవగాహన కల్పిస్తారని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బిఎస్‌బి రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ సౌమ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్ స్వరూప, విఆర్‌ఒ రవిబాబు, కళాశాల ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్, అసోసియేట్ ప్రొఫెసర్ దోరశిల శ్రీనివాసులు, గిరిబాబు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అధికారులకు శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు :సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర కీలకం అని, ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం సెక్టార్ అధికారులు బాధ్యతగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఎం వేణుగోపాల్ రెడ్డి తెలిపారు.సోమవారం కలెక్టరేట్‌లో సెక్టార్ అధికారులకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, జేసీ రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరితో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రీపోల్, పోల్‌డే, పోస్ట్‌పోల్‌లో సెక్టార్ అధికారుల బాధ్యతలపై అందించిన హ్యాండ్ బుక్‌ను పూర్తిగా చదివి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనప్పటి నుంచి ఎన్ఫోర్స్మెంట్ టీంలను సమన్వయం చేసుకుంటూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాల్సి ఉంటుందన్నారు. జేసీ జి.రాజకుమారి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాలలో అవసరమైన సాధరణ సౌకర్యాలను పరిశీలించి వివరాలను వెంటనే అందించాలన్నారు. సమావేశంలో రిటర్నింగ్ అధికారులు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు గంగరాజు, లక్ష్మీ కుమారి, జిఎంసి అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మీ, ఆర్డీవో శ్రీకర్ పాల్గొన్నారు.



క్యాంపస్ ఇంటర్వ్యూలో ఎంపికైన విద్యార్థులతో ఎమ్మెల్యే శివకుమార్

ఐఎల్ఎం ఇంటర్వ్యూలో 142 మంది ఎఎస్ఎన్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

బెంగళూరు రాష్ట్రానికి చెందిన ప్రముఖ మల్టీనేషనల్ సంస్థ ఐఎల్ఎం నిర్వహించిన క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎఎస్ఎన్ డిగ్రి కళాశాల విద్యార్థులు ప్రతిభ చూపారు. మొత్తం 142 మంది విద్యార్థులు తమ కళాశాల నుండి ఎంపికైనట్లు ఎఎస్ఎన్ విద్యాసంస్థల ఛైర్మన్, తెనాలి నియోజకవర్గ శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ సోమవారం తెలిపారు. ఏడాదికి రూ 2.52 వేలు వేతనంతో ఐఎల్ఎం సంస్థ ఉచిత వసతి కల్పిస్తుందని వెల్లడించారు. గత 22 ఏళ్లుగా తమ విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్న ఐఎన్ఎం సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. అధ్యాపకుల బోధనా నైపుణ్యంతోనే ఎఎస్ఎన్ విద్యాసంస్థల విద్యార్థులు బహుళజాతి సంస్థల్లో కొలువు సాధించగలుగుతున్నారని అన్నారు. అకడమిక్ విద్యాబోధనతో పాటు సాఫ్ట్ వేర్ రంగానికి తోడ్పడే ప్రోగ్రాంలను డిజైన్ చేసే సాంకేతిక పరిజ్ఞానాన్ని బోధిస్తున్న అధ్యాపక బృందాన్ని అభినందించారు. క్రమశిక్షణతో విద్యను అభ్యసించిన విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహిస్తారన్నారు. క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కొలసాని రాంచంద్ అభినందించారు.



మాట్లాడుతున్న నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు

'ముస్లిం మైనార్టీలకు వడ్డీలేని రుణాలు ఇస్తాం'

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

టిడిపి అధికారంలోకి వచ్చిన తర్వాత చిరు వ్యాపారులు చేసుకునే ముస్లిం మైనార్టీలకు రూ.5 లక్షల వరకు వడ్డీలేని రుణాలు అందజేస్తామని నర్సరావుపేట ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలు అన్నారు. సత్తెనపల్లిలోని రఘురాం నగర్‌లో ముస్లిం మైనార్టీల ఆత్మీయ సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకృష్ణదేవరాయలు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో షేక్‌లకు నాలుగు శాతం రిజర్వేషన్లు కల్పించారని సయ్యద్, పఠాన్ లకు రిజర్వేషన్ కల్పించేందుకు, ఎంపి ల్యాడ్ నిధులతో పార్లమెంటు పరిధిలో షాదిఖానాలు,కమ్యునిటీ భవనాల నిర్మాణాలకు కృషి చేస్తానని చెప్పారు. టిడిపి-జనసేన ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జగన్ నాడు తన పాదయాత్రలో ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని అన్నారు. కార్యక్రమంలో యెలినేడి రామస్వామి, చౌట శ్రీనివాసరావు, సయ్యద్ మాబు, షేక్ జానీ, ఖాజావలి, బుడే పాల్గొన్నారు.

పట్టుదలతో ఉన్నత లక్ష్యాలు చేరుకోవాలి

క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలని టిడిపి జనసేన ఉమ్మడి అభ్యర్థి కన్నా లక్ష్మీనారాయణ విద్యార్థినులకు ద్దనిలకు సూచించారు. సత్తెనపల్లిలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యా లయంలో కొర్రపాటి పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం పదో తరగతి విద్యార్థినిలకు పరీక్ష సామాగ్రి, స్టడీ మెటీ రియల్‌ను పంపిణీ చేశారు.

వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తాం

టిడిపి అధికారంలోకి రాగానే వ్యాపారుల సమస్యలు పరిష్కరిస్తామని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. సత్తెనపల్లి కాకతీయ కళ్యాణ మంటపం లో ఎరువులు పురుగుమందులు విత్తనాల వ్యాపారులు డిస్ట్రిబ్యూటర్స్ తో సోమవారం ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కన్నా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ తాము అధికారంలోకి రాగానే సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని చెప్పారు. శ్రీకృష్ణ దేవరాయలు మాట్లాడుతూ ఎరువులు అందక చాలామంది డీలర్స్ డిస్ట్రిబ్యూటర్ ఇబ్బంది పడుతున్నారని సకాలంలో రైతులకు అందించలేక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.



పదో తరగతి బాలికలకు పరీక్ష సామాగ్రి పంపిణి

ప్రజాశక్తి - వినుకొండ

కేజీబీవీ పాఠశాల యంగ్ స్టార్స్ హెల్పింగ్ హార్ట్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారి సహకారంతో పదవ తరగతి విద్యార్థులకు సోమవారం పరీక్ష సామాగ్రి పంపిణి చేశారు. వినుకొండ జనసేన పార్టీ ఇంచార్జి కొంజెటి నాగశ్రీను , మాచర్ల బిజెపి ఇంచార్జి మేడం రమేష్, లాయర్ ఎంవీ అప్పారావు పాల్గొన్నారు. నాగశ్రీను మాట్లాడుతూ వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తుని తీర్చి దిద్దుకోవాలని సూచించారు.

అప్పు ఇచ్చిన వాళ్ల బెదిరింపులు

'జగనన్నకు చెబుదాం'లో అదనపు ఎస్పీ ఆర్.రాఘవేంద్ర ఫిర్యాదు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కారం మార్గం చూపడం ద్వారా ఈ కార్యక్రమంపై ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలని అద నపు ఎస్పీ (అడ్మిన్)ఆర్.రాఘవేంద్ర అన్నారు. పల్నాడు జిల్లా నరసరావు పేట లోని పోలీస్ కార్యాలయంలో సోమ వారం 'జగనన్నకు చెబుదాం' నిర్వ హించారు. పల్నాడు జిల్లా ఎస్పీ. వై. రవి శంకర్‌రెడ్డి ఆదేశాల మేరకు 'జగనన్నకు చెబుదాం'లో అదనపు ఎస్పీ పాల్గొని ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు. కుటుంబ, ఆర్థిక, ఆస్తి తగాదాలు మొదలగు సమస్యలకు సంబంధించి ఫిర్యాదులు అందినట్లు చెప్పారు.

కొనుగోలు చేసిన క్వారీని రిజిస్టర్ చేయట్లేదు

చిలకలూరిపేట మండలం పోలిరెడ్డిపాలానికి చెందిన నార్నే హనుమంతరావు తన మిత్రునితో కలిసి గ్రానైట్ క్వారీ నడుపుతున్నారని, వారి క్వారీ పక్కనే ఉన్న మరో క్వారీని రూ.22 లక్షలకు కొనుగోలు చేశారు. అయితే, క్వారీ అమ్మిన వ్యక్తి ఆ క్వారీని కొనుగోలుదారులకు చెం దేలా రాయడం లేదని, తీసుకున్న డబ్బు లూ తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నారని, ఈ విషయమై ప్రశ్నిస్తే కొట్టేందుకు వస్తున్నారని తనకు న్యాయం చేయాలనే ఫిర్యాదు అందింది.

అప్పుల వారి నుండి ప్రాణహాని ఉంది

కూలి పనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించు కుం టామని ఈ నేపథ్యంలో అదనపు ఆదాయం కోసం చీటీపాటలు నిర్వహించగా, చిట్టీలు పాడుకున్న చాలా మంది తమకు డబ్బులు ఎగ్గొట్టారని పిడుగురాళ్ల మండలం జానపాడు కి చెందిన మల్లికార్జునరావు శివమ్మ దంపతులు చెప్పారు. దీంతో, తమ వద్ద చిట్టీలు పాడుకున్న మరికొంతమందికి తాము డబ్బులు ఇచ్చేందుకు బయట వ్యక్తుల వద్ద అప్పులు చేశామని, వాటిని తిరిగి ఇచ్చేందుకు ఇబ్బంది పడుతున్నామని,ఈ క్రమంలో అప్పులు ఇచ్చిన వారి నుండి వేధింపులు ఎక్కువయ్యాయని, ప్రాణ హాని ఉందని రక్షణ కల్పించాలని కోరారు.

భర్త లేని సమయంలో ఇబ్బంది పెడుతున్నాడు

మండల కేంద్రం వెల్దుర్తికి చెందిన మహిళ తమ గ్రామానికి చెందిన ఒక వ్యక్తి కొంత కాలంగా తనను ఇబ్బంది పెడుతున్నాడని ఫిర్యాదు చేసింది. తన భర్త లేని సమయంలో తనను శారీరకంగా ఇబ్బంది పెడుతున్నాడని, తన ఆస్తులను నాశనం చేస్తున్నాడని, కత్తితో పొడిచి చంపుతానని బెదిరిస్తున్నాడని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేసింది.



కొడుకు మృతిపై అనుమానం

తమ పెద్ద కుమారుడు సత్తెనపల్లిలోని బార్ అండ్ రెస్టారెంట్‌లో చనిపోయాడని, అతని మృతిపై తనకు, తన బంధువులకు అనుమానం ఉందని సత్తెనపల్లికి చెందిన ఒక మహిళ ఫిర్యాదు చేసింది.ఈ విషయమై విచారణ చేసి న్యాయం చేయాలని కోరింది.

పెట్రోల్ బంకుల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - వినుకొండ :మండల కేంద్రం శావల్యాపురం, కనుమల్ల పూడిలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ శివ శంకర్ సోమవారం శంకుస్థాపన చేశారు. బిపి సిఎల్ సౌజన్యంతో సుమారు కోటి రూపాయలు పెట్టుబడితో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. భవిష్యత్తును దృష్ట్యా స్థల సేక రణ జరిగిందని, రానున్న రోజుల్లో సిఎన్జి ఫిల్లింగ్ స్టేషన్,ఎలక్ట్రిక్ ఫిల్లింగ్ స్టేషన్ తో పాటు బ్యాంక్ ఏటీఎంలు పెట్టుకునే విధంగా సౌకర్యాల కోసం సుమారు 25 సెంట్లకు పైన భూమిని సేకరించి ఉంచినట్లు చెప్పారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి సరోజిని, మండల ప్రత్యేక అధికారి వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల :రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంక్ నిర్మాణానికి కలెక్టర్ శివశంకర్ సోమవారం ఉదయం శంకుస్థాపన చేశారు. స్థానిక ఆర్‌టిసి గ్యారేజి ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూమిలో శంకుస్థాపన జరిపిన అనం తరం కలెక్టర్ మాట్లాడుతూ రెవిన్యూ శాఖ ఆధ ్వర్యంలో ఇప్పటికే నర్సరావుపేట కలెక్టర్ కార్యా లయంలో ఐఓసిఎల్ సహకారంతో రూ 2.80 కోట్లతో పెట్రోల్ బంక్ నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఇక్కడ రోజుకి 5వేల లీటర్ల అమ్మకాలు జరుగు తున్నాయన్నారు. ఇదే తరహాలో హైవేలు, ప్రధాన రహదారికి పక్కన ఉన్న ప్రభుత్వ స్థలాలలో ఇంటిగ్రేటేడ్ పెట్రోల్ బంకులను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు చెప్పారు. బిపిసిఎల్ ఆర్థిక సహకారంతో మాచర్ల, శ్యామరాజుపురంలలో పెట్రోల్ బంక్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గురజాల ఆర్‌డిఓ రమాకాంత్‌రెడ్డి, తహశీల్దార్ మంజునాథరెడ్డి, సిఎస్‌డిటి మురళీధర రావు, మున్సిపల్ కమిషనర్ దేవళ్ళ వెంకటదాసు, ఎంపిడిఓ సరోజిని, ఆర్‌ఐ నిమ్మల శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంట్లు పోయినవి

తెలంగాణ రాష్ట్రం, హైదరాబాద్, జూబ్లీహిల్స్, జర్నలిస్ట్ కాలనికి చెందిన కొండా లక్ష్మణరావు S/o సుబ్బారావు అను నేను యావన్మందికి తెలియజేయడ మైనది ఏమనగా తమిళనాడు రాష్ట్రం ధర్మపురి జిల్లా హెూసూరు సబ్ రిజిస్టర్ ఆఫీసులో రిజిస్టర్ కాబడిన డాక్యుమెంట్ నెం.320/1992 రోజ్ ల్యాండ్ పార్ట్-2 ప్రాపర్టీ (సర్వే.నెం.149/2)కి చెందిన ఒరిజినల్ డాక్యుమెంటును ఈనెల 2న పల్నాడు జిల్లా నరసరావుపేటలోని ప్రకాష్ నగర్, ఆర్టీసీ బస్టాండ్ వెనుక వైపున గల బంధువుల ఇంటికి వచ్చిన క్రమంలో ఎక్కడో పడిపోయినవి. ఎంత వెదికినను దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల పై అడ్రస్ లేదా 9394712208 ఫోన్ నెంబర్ లో తెలియపరచగలరు. ఎవరికైనా దొరికి దుర్వినియోగ పరస్తే చట్టపరంగా నేను తీసుకొను చర్యలకు బాద్యులగుదురు.

పేపరు ప్రకటన
మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.A. No. 796/2023 in A.S. No. 20/2017

బిట్వీన్ :
యడవల్లి అరుణకుమారి (డైడ్) అండ్ వగైరాలు ..... పిటీషనర్లు / అప్పిలెంట్లు
మరియు
వడ్లమూడి వెంకటేశ్వర్లు (డైడ్) అండ్ వగైరాలు .... రెస్పాండెంట్స్
టు,
R-7) దేసు పద్మజ, భర్త : వాసు, వయస్సు 30 సం॥లు, నివాసం : గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా, క్రోసూరు గ్రామం మరియు మండలం, పల్నాడుజిల్లా.
R-8) ఆదేపు ప్రసన్న, భర్త : శివయ్య, వయస్సు 29 సం॥లు, నివాసం, గవర్నమెంట్ హాస్పిటల్ ఎదురుగా, క్రోసూరు గ్రామం మరియు మండల, పల్నాడుజిల్లా.

పై నెంబరు గల అప్పీలులో మీ యిరువురిని రెస్పాండెంట్స్ 7 మరియు 8 లుగా చేర్చుటకు పై నెంబరు పిటీషన్ దాఖలు చేయగా మీకు కోర్టు ద్వారాను మరియు పోస్టు ద్వారాను నోటీసులు పంపియున్నను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టువారు మీ యొక్క హాజరు నిమిత్తం ది. 18-4-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. ఆ రోజున మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై మీ యొక్క ఆక్షేపణలు తెలియజేయవలసినదిగా కోరడమైనది. లేనియెడల మీపై పరోక్షంగా తీర్మానించ బడునని ఇందుమూలంగా ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఈ పేపరు ప్రకటన ది. 15-3-2024వ తేదీ లోపు ప్రచురించడమైనది.)
వాయిదాతేది : 18-4-2024
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

పి.వి.నరసింహ శాస్త్రి,
సత్తెనపల్లి. **అడ్వకేట్, సత్తెనపల్లి.**
ది.11-3-2024 సెల్ : **9030104944.**

ఒంగోలు ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టులో
TOP No : 9/2023

తాటి పెద్దబ్బాయి వగైరా ... పిటిషనర్లు
వర్సెస్
జాగర్లమూడి రామకృష్ణారావు వగైరా... రెస్పాండెంట్లు

To
1)జాగర్లమూడి రామకృష్ణారావు
తండ్రి కాశీ విశ్వనాథం,
Do.No. 6/1, కమలేష్ Encliv,ప్లాట్ నెంబర్ 15,
చంద్రమౌళి నగర్, గుంటూరు.
2) చిరుమామిళ్ల స్వాతి భర్త అశోక్ బాబు
35 వార్డు చంద్రమౌళి నగర్ గుంటూరు

పిటిషనర్లు తాలూకు ఓఎస్ నెం : 293/2012 రు దావాను అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఉన్న ఓ.ఎస్ :13/2013 దావా తో కలిపి విచారించుటకు గాను అద్దంకి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఉన్న ఓ. ఎస్ 293/2012 రు దావా ను అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టుకు ట్రాన్స్ ఫర్ చేయించమని కోరుచు పిటిషనర్ల పై నెంబర్ న ట్రాన్స్ ఫర్ పిటిషన్ (TOP) దాఖలు చేయగా మీ నోటీస్ నిమిత్తం తేది : 27-03-2024 నకు వాయిదా వేసినారు కనుక వాయిద రోజున ఉదయం 10.30 గంటలకు పైకోర్టులో స్వయంగా గాని లేదా అడ్వకేట్ ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలసినది లెని యెడల మీ మీ పరోక్షమునందు తీర్మానించబడునని తెలియజేయడమైనది

// కోర్టు వారి ఉత్తర్వులు మేరకు //

ఒంగోలు
తేది : 10-03-2024 ఇట్లు
గుంటూరు రామమూర్తి
అన్నపరెడ్డి సునీత
పిటిషనర్ల తరపు న్యాయవాదులు
ఒంగోలు

GENERAL NOTICE
IN TIIE COURT OF TIIE PRL. SENIOR CIVILJUDGE BAPATLA
I. P No. 1/2024.

Between:-
Vattiprolu Yedukondidu. .... Petitioner.
and
I. Bommisetty Subba Rao, 2. Vakkapatla Rama Rao, 3. Vakkapatla Srinivasa Rao, 4. Vakkapatla Venkatappaialt, 5. Surisetty Subba Rao, 6. Nizampatnam Rahaimulta, 7. Pathan Khadarvali, S. Marella Radha Devi, 9. Kakumanu Srinivasa Rao, 10. Shaik Adam, 11. Paklcela Sambasiva Rao, 12. Vattiprolu Bhulakshmi, 13. Ikkurthi Sriramulu, 14. Doppalapudi Prasad, 15. Talluri Gitanjaneyulu, 16. Talluri Sambasiva Rao, 17. Addanki Venkateswarlu, 18. Patri Yesu Babu, 19. Vinnakota Krishna, 20. Tadiwaka Poorna Chandra Rao, 21. Kamisetty Parvathi, 22. Nanduri Naga Lakshmi, 23. Shaik Salam, 24. Yenduri Sireesha, 25. Pabbisetty Govardhana Rao. 26. The Official Receiver, Guntur. ..... Respondents.
To Respondents i.e.
1. Bommisetty Subba Rao, S/o. Venkateswarlu, Hindu, aged about 68 years, R/o. Brahmin Street, Ponnur Town, Guntur District.
2. Vakkapatla Rama Rao, S/o. Subba Rao, Hindu, aged about 42 years, R/o. Opp. Eedga, Itikampadu Road, Ponnur Town, Guntur District.
3. Vakkapatla Srinivasa Rao, S/o. Subba Rao, Hindu, aged about 50 years, R/o. Sambasiva Nagar Colony, Backside of Prl. Jr. Civil Judge Court, Ponnur Town, Guntur District.
4. Vakkapatla Venkatappaiah, S/o. Subba Rao, Hindu, aged about 45 years, R/o. Peda Itikampadu, Ponnur Mandal, Guntur District. .
5. Surisetty Subba Rao, S/o. Kotaiah, Hindu, aged about 60 years, R/o. Bharathi Nagar-Upparapalem Post, Ponnur Mandal, Guntur District.
6. Nizampatnam Rahamtulla, S/o. Ismail, Muslim, aged about 60 years, R/o. Itikampadu Road, Ponnur Town, Guntur District.
7. Pathan Khadar Vali, S/o.Udooth Khan, Muslim, aged about 37 years, R/o. Itikampadu Road, Ponnur Town, Guntur District.
8. Marella Radha Devi, W/o. Srihari, Hindu,, aged about 45 years, R/o. Opp. ALL Church, Nidubrolu, Ponnur rown, Guntur District.
9. Kakumanu Srinivasa Rao, S/o late Venkaiah, Hindu, aged about 60 years, R/o. Bhavanagar Colony. 5th Lane, Ponnur Town, Guntur District.
10. Shaik Adam, sin, not known, Muslim. aged about 62 years, R/o. Itikampadu Road, Ponnur Town, Guntur District.
11. Pakkela Sambasiva Rao, S/o. Nogeswara Rao, Hindu, aged about 47 years, R/o. Kasukarru Village, Ponnur Mandal, Guntur District.
12. Vattiprolu Bhulakshinii W/o Venkateswara Rao, Hindu, aged about 50 years, R/o. Peda Itikampadu Village Ponnur Mancini, Guntur District.
13. Ikkurthi Sriramulu, S/o. Reddemma, Hindu, aged about 60 years, R/o. China Itikampadu Village, H/o. Nanduru, Ponnur Mandal, Guntur District.
14. Doppalapudi Prasad, S/o. not knwon, Hindu, aged about 47 years, Rio. Mulukuduru Village, Ponnur Mandal. Guntur District.
15. Talluri Gitanjaneyulu, S/o. Sambasiva Rao, Hindu, aged about 47 years, R/o. Near Krishna Mandiram, Kasukarru Village, Ponnur Mandal, Guntur District.
16. Talluri Sambasiva Rao, S/o. note known, Hindu, aged about 67 years, R/o. China Itikampadu Village, H/o. Nanduru, Ponnur Mandal, Guntur District.
17. Addanki Venkateswarlu, S/o. Krishnamma, Hindu, aged about 50 years, R/o. Nanduru Village, Ponnur Mandal, Guntur District.
18. Patri Yesu Babu, S/o. not known, Hindu, aged about 45 years, R/o. Chintalapudi Village, Ponnur Mandal, Guntur District.
19. Vinnakota Krishna, S/o. Somayajultt, Hindu, aged about 60 years, R/o. Nanduru Village, Ponnur Mandal, Guntur District.
20. Tadiwaka Poornachandra Rao, S/o. Radhaiah, Hindu, aged about 53 years, R/o. Bhavanagar Colony Katta, Ponnur Town, Guntur District.
21. Kamisetty Parvathi, W/o. Pakeeraiah, Hindu, aged about 55 years, R/o. Nanduru Village, Ponnur Mandal, Guntur District.
22. Nanduri Naga Lakshmi, W/o. Srinivasa Raju, Hindu, aged about 55 years, R/o. Nanduru Village, Ponnur Mandal, Guntur District.
23. Shaik Salam, S/o. not known, Muslim, aged about 47 years, R/o. Nanduru Village, Ponnur Mandal, Guntur District.
24. Yenduri Sireesha, W/o. Suresh Kumar, Hindu, aged about 40 years, R/o. Railpet, Bapatla Town and District.
25. Pabbisetty Govardhana Rao, S/o. not.known, Hindu, aged about 57 years, Business, R/o. Sharaff Bazar, Tenali Town, Guntur District.
26. The Official Receiver, District Court Compound, Guntur.

The above numbered I.P. was filed by the Petitioner to declare him as Insolvent before the above Hon'ble Court. The Hon'ble Court ordered to publish the General Notice in News Paper i.e. Praja Sakthi that if any person have any objection with regard to the above I.P. they may attend before the Hon'ble Court in person or through an Advocate on 14.03.2024 at 10.30 AM. Otherwise, the Petition will be decide against you indirectly. **Adjournment Date : 14.03.2024.**
With the orders of the Hon'ble Court.

Bonigala Ankamma Rao,
I. Balakrishna,
Advocate for Petitioners
Bapatla. Cell : 9866673301.



సమస్యలపై పంచాయతీ కార్మికుల ఒక్కరోజు సమ్మె

ప్రజాశక్తి - గుంటూరు రూరల్


ఫిరంగిపురం మండలంలోని గ్రామపంచాయతీ కార్మికుల బకాయి జీతాలు ఇతర సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల కార్మికులు ఒకరోజు సమ్మె నిర్వహించి మండల కేంద్రంలోని ఈఓపిఆర్డి కార్యాలయం వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వై. నేతాజీ మాట్లాడుతూ కష్టించి పనిచేస్తున్న గ్రామపంచాయతీ కార్మికులకు జీతాలు చెల్లించడం లేదన్నారు. పంచాయతీలకు రావలసిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం తమ ఖజానాలో జమ చేసుకోవడంతో గ్రామపంచాయతీలు కనీస అవసరాలు సమకూర్చుకోలేని దయనీయ స్థితిలో ఉన్నాయన్నారు. గత ఎన్నికల్లో ఉద్యోగుల ఒదరికీ 10 వేలకు తక్కువ లేకుండా జీతాలు చెల్లిస్తానని జగన్ హామీ ఇచ్చి ఐదేళ్ల పరిపాలన పూర్తి చేసినా నేటికీ అమలు చేయలేదన్నారు. బకాయి జీతాలు చెల్లింపు, కనీస వేతనాలు అమలు తదితర సమస్యల పరిష్కారం కోసం నిరవధిక పోరా టానికి సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సిఐటియు మండల ప్రధాన కార్యదర్శి ఎస్కే మస్తాన్‌వలి, నాయకులు చందోలు రామారావు, ఇబ్రహీం, అనోక్, శ్రవణ్, మేనకరావు, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పారిశ్రామిక దిక్సూచిగా ఏపీ

విశాఖ రాజధాని ఏర్పాటుతో మారనున్న రాష్ట్ర ముఖచిత్రం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

రానున్న ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామిక, ఉపాధి రంగాలకు దిక్సూచిగా నిలుస్తుందని ఏఎన్ యూ ఉపకులపతి ఆచార్య పి. రాజశేఖర్ అన్నారు. సోమవారం విశ్వవిద్యాలయంలో వాయిస్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ టెక్నాలజీ అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ టెక్నాలజీ అకాడమీ ఆధ్వర్యంలో పరిశ్రమలు, ఉపాధి కల్పించే అధికారులకు అవగాహన సదస్సును విశ్వవిద్యాలయంలో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఉపకులపతి ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ విశాఖ పారిశ్రామిక రాజధానిగా దినదినాభివృద్ధి చెందుతుందని, మరో ఐదేళ్లలో రాష్ట్ర యువతకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ మ్యానుఫ్యాక్చరింగ్ క్లస్టర్, ఐటీ ఇండస్ట్రీ అభివృద్ధి జరుగుతుందని వివరించారు. దీంతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా వస్తాయని పేర్కొన్నారు. ఏపీ ఎస్ ఆర్ టి చైర్మన్ ఎస్ వెంకట్ మేడపాటి మాట్లాడుతూ ప్రభుత్వం విద్యాదీవెన, వసతి దీవెన, విదేశీ విద్యా దీవెన , ఏపీ ఎన్నార్టీ ద్వారా ఉచితంగా జి.ఆర్.ఇ , టోఫెల్ , ఐఇఎల్టిఎస్ కోచింగ్ లు ఇస్తున్నట్లు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ ఇన్నోవేషన్ టెక్నాలజీ అకాడమీ సీఈవో డాక్టర్ డివి .రామకోటిరెడ్డి మాట్లాడుతూ మరో ఐదేళ్లలో పారిశ్రామిక రాజధానిగా ఏపీ గుర్తింపు పొందుతుందన్నారు. ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ప్రధాన లక్ష్యంగా సీఎం జగన్మోహన్ రెడ్డి విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారని వెల్లడించారు. రాష్ట్రంలో ప్రతి ఏటా దాదాపు లక్ష మంది విద్యార్థులు ఆయా కోర్సులు పూర్తి చేస్తున్నారని అందులో 60 వేల మంది క్యాంపస్ ఇంటర్వ్యూలలో ఉద్యోగాలు సాధిస్తున్నారని తెలిపారు. అలాగే కొందరు విదేశీ చదువుల కోసం వెళ్తుంటే మరికొందరు వృత్తి నైపుణ్య శిక్షణ తీసుకొని ఉపాధిని పొందుతున్నారని వివరించారు. రాష్ట్రంలో ఏర్పడుతున్న పారిశ్రామిక పార్కులు, పోర్టులు, షిప్పింగ్ యార్డులు వేలాది మంది విద్యార్థులకు ఉద్యోగాలు కల్పిస్తాయన్నారు. చెన్నై నుంచి హెచ్ సి ఎల్ ప్రతినిధిగా పాల్గొన్న వినోద్ మాట్లాడుతూ ఏపీ ఐ టి ఏ, హెచ్ సి ఎల్ లు సంయుక్తంగా డేటా ఇంజనీరింగ్, ఫుల్ స్టాక్ జావా కోర్సులలో శిక్షణ తో పాటు సర్టిఫికెట్ అందజేస్తామని వివరించారు. కార్యక్రమంలో విజయవాడ హెచ్ సి ఎల్ ప్రతినిధి సిహెచ్. సతీష్ కుమార్, టెక్ మహేంద్ర ప్రతినిధి వి. శ్రీనివాస్ రెడ్డి, ఫిక్కీటీ ఎడెక్స్ ఉపాధ్యక్షుడు మూర్తి నిరంజన్, విశ్వవిద్యాలయ రెక్టర్ ఆచార్య పి. వరప్రసాద మూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బీ .కరుణ, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య పి. సిద్ధయ్య తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు 4వ విడత చెక్కు పంపిణీ

ప్రజాశక్తి దుగ్గిరాల : చిన్న చిన్న వ్యాపారాలు చేసుకుంటూ మహిళలు కుటుంబ పోషణకు అండగా ఉంటారని ప్రతి సంవత్సరం అర్హత గల వారికి రూ.18,750 వారి ఖాతాల్లో జమ చేస్తున్నట్లు ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం దుగ్గిరాల వ్యవసాయ మార్కెటింగ్ యార్డులో జగనన్న చేయూత నాలుగో విడత చెక్కును ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావుతో కలిసి మహిళలకు అంద జేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాండ్రు కమల, ఎంపీపీ, జెడ్పిటిసి తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర అధ్యక్షులు కేశసం శంకర్రావు దీక్షా శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ స్వర్ణకారుల అభివృద్ధి కొరకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తున్నట్టుగా రెండు రోజుల్లో ముఖ్యమంత్రి జీవో ఇస్తారని చెప్పి ఇంతవరకు ఇవ్వలేదని విమర్శించారు. తిరుమల తిరుపతి దేవస్థానం వారు మంగళ సూత్రాల విక్రయం పేరిట స్వర్ణకారులకు పని లేకుండా చేస్తున్నారని విమర్శించారు. స్వర్ణకారులు చాలీచాలని వేతనాలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ప్రభుత్వం ఏర్పడి 58 నెలలు అయినప్పటికీ స్వర్ణకారుల సమస్యలు మాత్రం పరిష్కరించడానికి వైఎస్ఆర్సిపి ప్రభుత్వం చర్యలు చేపట్టలేదని విమర్శించారు. దీక్షలో సంఘం అధ్యక్షులు పారేపల్లి మహేష్ నాయకులు ఏ ఎస్ కే డాంగే, మం రాము, జే రాము, బి నారాయణరావు, జి శ్రీనివాసరావు, జి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఉర్దూ పాఠశాలలో తనిఖీ

ప్రజాశక్తి దుగ్గిరాల :ఉర్దూ పాఠశాలలో తప్పనిసరిగా ఉర్దూ బోధించాలని ఉర్దూ పాఠశాల ఉపతనిఖీ అధికారి ఎండిఎం ఖాసిం ఉపాధ్యాయులను కోరారు. మండలంలోని దుగ్గిరాల పెనుమాలి, చిలువూరు గ్రామాలలోని ఉర్దూ పాఠశాలలను సోమవారం ఆయన తనిఖీ చేశారు దుగ్గిరాల లోని ఉర్దూ పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరిశీలించారు. ఇటీవల చిలువూరు గ్రామంలో నిర్వహించిన బాలోత్సవంలో బహుమతులు పొందిన పాఠశాల విద్యార్థులను అభి నందించారు. పాఠశాలలో రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయుడు గయాసుద్దవుల తదితరులు పాల్గొన్నారు.

పెట్రోల్ బంకులు తనిఖీ

ప్రజాశక్తి పొన్నూరు రూరల్ :పొన్నూరు పట్టణంలోని భారత్ పెట్రోల్ బంకులో సోమవారం జిల్లా అధికారులు తనిఖీలు నిర్వహించారు. జిల్లా లీగల్ మెట్రాలజీ అధికారి కొండారెడ్డి తనిఖీల్లో పాల్గొని మాట్లాడుతూ గత శనివారం వినియోగదారుడు చాంద్ భాషా ఫిర్యాదు మేరకు సోమవారం బంకులో తనిఖీలు చేపట్టామన్నారు. గత శనివారం మహిళా సిబ్బంది పొరపాటున ఇచ్చిన డబ్బులలో పెట్రోల్ వ్యత్యాసం రావ డంతో ఈ పరిణామం జరిగిందని వివరించారు. ఎలక్ట్రానిక్ మీటర్, సిసి పుటేజీ, చాంద్ బాషా వాహనం అన్ని తనిఖీలు చేశామని ప్రాథమికంగా ఎటువంటి పొరపాటు లేదని నిర్ధారించామన్నారు. వాహనదారులకు ఎటువంటి అనుమా నాలు వచ్చిన టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలన్నారు.



జగనన్న కాలనీలో విద్యుత్ ఉపకేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :తెనాలి మండలం నేలపాడు జగనన్న కాలనీ లేఔట్ లో రూ 6.5 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కెవి ఇండోర్ విద్యుత్ ఉపకేంద్రాన్ని తెనాలి శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ సోమవారం ప్రారంభించారు. జగనన్న కాలనీ నిర్మాణాల్లో భాగంగా విద్యుత్ సరఫరాను చేకూర్చడంపై హర్షాన్ని వ్యక్తంచేశారు. తేలప్రోలు గ్రామంలో గ్రామ సచివాలయ నూతన భవనంతో పాటు పలు అభివృద్ధి పనులను ప్రారంభించామన్నారు. మున్సిపల్ చైర్పర్సన్ తాడిబోయిన రాధిక రమేష్, జెడ్పిటిసి ఉమాప్రణతి, నేలపాడు, తేలప్రోలు సర్పంచ్ నాగమల్లేశ్వరరావు, బాషా పాల్గొన్నారు.

సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీస్ కవాతు

ప్రజాశక్తి మంగళగిరి :రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగిం చుకోవాలని పట్టణ సీఐ శ్రీనివాసరావు తెలిపారు. మంగళగిరి నగరం లోని సమస్యాత్మక ఏరియాలలో సోమవారం పోలీస్ కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ తుషార్ డూడీ, డీఎస్పీ రవికాంత్ ఆదేశాల మేరకు సమస్యాత్మక ప్రాంతాలు పోలీస్ కవాతు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సమస్యాత్మక ప్రాంతాల్లో భద్రతా దళాల పహారా పెంచామని, ఇప్పటికే పలు గ్రామాల్లో ప్రత్యేక పోలీస్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్ట మన్నారు. పట్టణంలోని రౌడీ షీటర్లు ఎలక్షన్లో ఓటు హక్కు వినియోగించుకొని ఇంటి వద్దనే ఉండాలని, ఎటువంటి అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొనకుండా బైండోవర్ చేస్తామని తెలిపారు. పట్టణ ఎస్ఐ ఎస్.కె ఖాజీబాబు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అన్నదానం

ప్రజాశక్తి పొన్నూరు రూరల్ :మన పొన్నూరు బ్లడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో పొన్నూరుకు చెందిన పి రోశయ్య 20వ జ్ఞాపకార్థం రైల్వే స్టేషన్ దగ్గర ఉన్న నిరు పేదలకు అన్నదానం చేశారు. సంస్థఅధ్యక్షులు తిరుమల శెట్టి ఉమాశంకర్ మాట్లాడుతూ దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి గుడివాడ పవన్ సంస్థ సభ్యులు మల్లెబోయిన తేజ, తిరుమల శెట్టి జాహ్నవి, మేఘ నాథ్ కృష్ణవేణి వాటర్ ప్లాంట్ యం. నాగరాజు పాల్గొన్నారు.

మంగళగిరిలో స్వర్ణకారుల రిలే దీక్షలు

ప్రజాశక్తి మంగళగిరి :వైసిపి జాతీయ ప్రధాన కార్యదర్శి కార్యదర్శి రాజ్యసభ సభ్యులు విజయ సాయిరెడ్డి ఇటీవల జరిగిన కార్యక్రమంలో స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు. హామీ అమలు కాకపోవడంతో స్వర్ణకారులు జిల్లా స్వర్ణకారుల సంఘం ఆధ్వర్యంలో మంగళగిరి షరాఫ్ బజారులో దీక్షలు ప్రారంభించారు. బీసీ సంక్షేమ సంఘం

నేడు ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రారంభం

ప్రజాశక్తి తెనాలి :పురపాలక సంఘం పరిధిలో ఒకటో వార్డులో నూతనంగా నిర్మించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రారంభోత్సవం మంగళవారం ఉదయం 10 గంటలకు జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ బి శేషన్న సోమవారం తెలిపారు. ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అన్నా బత్తు ని శివకుమార్, చైర్పర్సన్ తాడిబోయిన రాధిక, వైస్ చైర్మన్, తదితరులు పాల్గొంటారని తెలిపారు.



సామాజిక సేవే రోటరీ క్లబ్ ధ్యేయం

ప్రజాశక్తి-తాడేపల్లి :సమాజానికి కొంత మేరకైనా సేవ చేయడమే రోటరీ క్లబ్ ధ్యేయమని రోటరీ క్లబ్ ఆఫ్ తాడేపల్లి అధ్యక్షులు పరుచూరి కిరణ్‌కుమార్ తెలిపారు. సోమవారం తాడేపల్లి పట్టణంలోని నులకపేటలోని ఆల్ మిజాన్ ఇంటర్నేషనల్ స్కూల్లో నూతన ఇంట్రాక్ట్ క్లబ్‌ను అసిస్టెంట్ గవర్నర్ కన్నెగంటి మురళీకృష్ణ చేతుల మీదుగా ప్రారంభి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోటరీ ఇంటర్నేషనల్ సూచనలో భాగంగా ఇంట్రాక్ట్ క్లబ్‌ను ప్రారం భించినట్లు తెలిపారు. ఆల్ మిజాన్ ఇంటర్నేషనల్ స్కూల్లో విలువలతో కూడిన విద్యనందిస్తున్నట్లు చెప్పారు. మరింత సేవాభావంతో ఈ పాఠశాల ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి వి.చంద్ర ఓబులరెడ్డి, శ్రీలత, తెనాలి క్లబ్ సభ్యులు ప్రవీణ్, గిరీష్, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన ఇంట్రాక్ట్ క్లబ్ అధ్యక్షులుగా నసీరోహుస్సేన్, ఉపాధ్యక్షులు ముస్కాన్, కార్యదర్శి ఎండి సమీన్, జాయింట్ సెక్రటరీ ధనుష్, కోశాధికారి రిహానా ఎన్నికయ్యారు.

చేబ్రోలులో చలివేంద్రం ఏర్పాటు

ప్రజాశక్తి - చేబ్రోలు



వేసవికాలం ఎండ తీవ్రత పెరుగు తుండటంతో ప్రజలకు చల్లని తాగునీరు అందించేందుకు స్థానిక డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వ ర్యంలో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని వర్సిటీ విసి పి రాజశేఖర్ ప్రారంభించారు. పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజంలో మంచి గుర్తింపు పొందిన గల్లా జ్ఞానేశ్వర్, చలి వేంద్రం నిర్వహణలో దాసరి రత్న రాజు, డాక్టర్ బొనిగల సంగీతరావు, కట్ల లెనిన్, ముత్తయ్య, మాణిక్యం లను అభినందించారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం అంబేద్క ర్ చైర్ అసిస్టెంట్ ప్రొఫెసర్, డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్, న్యాయవాది మధిర నాగేశ్వరరావు, ప్రొఫెసర్ బట్టు నాగరాజు తదితరులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

నిరుపేదలకు అండగా 'ఇందిరమ్మ అభయం'

ప్రజాశక్తి - మంగళగిరి



పేదల కుటుంబాల్లో వెలుగులు నింపేందుకు కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ అభయం పథకం రూపొందించడం పట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కంతేటి జీవన్ సాగర్ హర్షం వ్యక్తం చేశారు. మంగళగిరి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పేద కుటుంబాలకు అండగా ఉండాలని ఆ కుటుంబంలో మహిళ పేరు మీద ప్రతినెల రూ. 5 వేలు అందించే విధంగా పథకాన్ని రూపొందించారన్నారు. ఇందిరమ్మ అభయం పథకం అమలు కావాలంటే ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలన్నారు. వైఎస్ఆర్సిపి నవరత్నాల పథకం కరెంట్ బిల్లులు, నాలుగు చక్రాల వాహనాల వంటి నిబంధనలతో పేదలకు అందడం లేదని ఆయన విమర్శించారు. నియోజకవర్గంలో ఇందిరమ్మ అభయం పథకం గురించి ఇంటింటికీ ప్రచారం చేసి, ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వని, విభజన హామీలను అమలు చేయని బిజెపికి సార్వత్రిక ఎన్నికలలో ప్రజలు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే ప్రత్యేక హోదా సాధ్యమవుతుందన్నారు.



అమరావతే ఏకైక రాజధాని : ఎంపి

ప్రజాశక్తి - తుళ్లూరు

ఎన్నికల అనంతరం వైసిపి ప్రభుత్వం కుప్ప కూలిపోవడం ఖాయమని, నరసాపురం ఎంపి కె రఘురామ కృష్ణంరాజు అన్నారు. సోమవారం ఆయన తుళ్లూరు రైతు దీక్షా శిబిరం వద్ద వచ్చి రైతులు, మహిళలకు సంఘీభావం తెలిపారు. అనంతరం మాట్లాడుతూ అమరావతి అభివృద్ధి ఐదేళ్ల పాటు ఆగిపోయిందని, చంద్రబాబు సిఎం అయ్యాక తిరిగి అభివృద్ధిలో పయనిస్తుందని అన్నారు. రాష్ట్ర ఏకైక రాజధానిగా అమరావతే ఉంటుందని, ఇందులో ఎలాంటి అనుమానాలు అవసరం లేదన్నారు. రాజధానిలో రోడ్ల నిర్మాణానికి ఉపయోగించాల్సిన ఇసుక, కంకరను స్థానిక ప్రజాప్రతినిధి అమ్ముకున్నట్లు పేపర్లలో చూశానన్నారు. మే 15 న ఎన్నికల కోడ్ వచ్చాక ఎలాంటి జులుం ఉండదని, మన అభిప్రాయాలని స్వేచ్ఛగా వెల్లడించ వచ్చన్నారు.1543 రోజులుగా ఉద్యమం చేస్తున్న రైతులు, ముఖ్యంగా మహిళలు అభినందనీయులని అన్నారు. ఈ సందర్భంగా రైతులు, మహిళా రైతులు రామ కృష్ణ రాజును సన్మానించి గౌతమ బుద్ధుని ప్రతిమను అందజేశారు.

కనపర్తి కిషోర్‌కు పిహెచ్‌డి



ప్రజాశక్తి - ఎఎన్‌యు : రేపల్లె ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో లెక్చరర్‌గా పని చేస్తున్న కనపర్తి కిషోర్‌కు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పిహెచ్‌డిని ప్రదానం చేసింది. మేథమెటిక్స్ విభాగంలో 'స్ట్రక్చర్ అండ్ ద థీయరీ ఆఫ్ ఫజ్జీ ఐడియల్స్ ఆఫ్ పార్షియల్ ఆర్డర్డ్ టెర్నరీ గామ సెమీగ్రూప్స్' అంశంపై పరిశోధనకు గాను పిహెచ్‌డిని ప్రదానం చేసినట్లు రీసర్చ్ సెల్ కో-ఆర్డినేటర్ డాక్టర్ పి.కిరణ్మయి తెలిపారు. గైడ్‌గా డాక్టర్ ఎ.గంగాధరరావు వ్యవహరించారు. కిషోర్ స్వస్థలం గుంటూరు రూరల్ మండలం బుడంపాడు కాగా ఆయనకు పిహెచ్‌డి రావడంపై మేథమెటిక్స్ విభాగం ప్రొఫెసర్లు, కుటుంబీకులతోపాటు బంధువులు, స్నేహితులు అభినందనలు తెలిపారు.



శిక్షణలో పాల్గొన్న ట్రక్కర్లు

250 మంది ట్రక్ డ్రైవర్లకు నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు : ట్రక్ డ్రైవర్లకు నైపుణ్యత అభివృద్ధి చేయటం ద్వారా సాధికారిత కల్పించేందుకు క్యాస్ట్రోల్ సిఆర్‌బి టర్బోమ్యాక్స్ ఆధ్వర్యంలో రెండ్రోజుల శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. వృత్తి పరమైన సామర్థ్యాలు పెంపొందించే కార్యక్రమాన్ని చేపట్టారు. దాదాపు 250 మంది ట్రక్కర్లు ఈ శిక్షణలో పాల్గొన్నారు. అవగాహన, వినోదాత్మక కార్యక్రమాలు చేపట్టారు. డ్రైవింగ్ భద్రత, ట్రక్ యాజమాన్యం, కొత్త సాంకేతికత, వ్యాపార లాభదాయకత నాలుగు కీలక అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా క్యాస్ట్రోల్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ సాంగ్వాన్ మాట్లాడుతూ ట్రక్కింగ్ కమ్యూనిటీ ఎప్పుడూ క్యాస్ట్రోల్ ఇండియాలో అంతర్భాగంగా ఉందన్నారు. దేశ వ్యాప్తంగా ఎంటర్‌ప్రెన్యూర్స్ ఆసక్తి పెంచటంతోపాటు, పదివేల మందికిపైగా ట్రక్కర్లకు నైపుణ్యం పెంపొందించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు చెప్పారు.

చలపతి ఫార్మసీలో చెస్ పోటీలు



విజేతలకు బహుమతులు అందజేస్తున్న డిఎస్‌డిఒ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు : చలపతి ఫార్మసీ కాలేజి, గుంటూరు ఆనంద్ చెస్ వింగ్స్ సంయుక్త ఆధ్వర్యంలో చలపతి ఫార్మసీ కాలేజిలో రాష్ట్రస్థాయి చెస్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో విజేతలకు రూ.53,000లు నగదు బహుమతులు అందజేశారు. వివిధ జిల్లాల నుండి సుమారు 265 మంది పాల్గొన్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు తెలిపారు. ఓపెన్ కేటగిరీలో గుంటూరుకు చెందిన శ్రీనివాసరెడ్డి విజేతగా నిలిచారు. అలాగే మొత్తం నాలుగు కేటగిరీలు నిర్వహించి, ప్రతి కేటగిరీ నుండి మొదటి మూడు స్థానాలు గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ బహుమతి ప్రదానోత్సవంలో డిఎస్‌డిఒ వెంకటేశ్వర్లు, చలపతి కాలేజి ప్రిన్సిపాల్ నాదెండ్ల రామారావు, రాష్ట్ర చెస్ కార్యదర్శి సుమాన్, కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పి.భానుప్రకాష్ తదితరులు పాల్గొని విజేతలను అభినందించారు.

విజ్ఞాన్‌లో ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ ఫెస్టివల్



సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న వివిధ దేశాలకు చెందిన విద్యార్థులు

ప్రజాశక్తి-గుంటూరు : విదేశీ విద్యార్థులు భారత దేశంలో విస్తృతంగా పర్యటిం చడంతో పాటు ఇక్కడి సంప్రదాయాలు, సాంస్కృతిక పద్ధతుల గురించి మరింత తెలుసుకోవడానికి వచ్చే ప్రతి అవకాశాన్ని ఉపయో గించు కోవాలని విజ్ఞాన్స్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ లావు రత్తయ్య సూచించారు. వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డీన్ ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ ఆఫీస్ ఆధ్వర్యంలో 'ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ ఫెస్టివల్'ను సోమవారం ఘనంగా నిర్వహించారు. 12 దేశాలకి చెందిన విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమాన్ని అన్ని దేశాల మధ్య ఐక్యత, దేశ సంస్కృతులను పంచుకోవడం, నాలెడ్జ్ షేరింగ్ అనే ఇతివృత్తంతో నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ లావు రత్తయ్య మాట్లాడుతూ సంవత్సరంలో కనీసం 3, 4 రోజులు స్థానిక స్నేహితులతో ఉంటే వారి ఆతిథ్య దేశం గురించి మరింత అర్థం చేసుకోవడానికి అవకాశం దొరుకుతుందన్నారు. ఆ విధంగా, వారు తమ దేశాలు, భారతదేశం మధ్య బలమైన సంబంధాలను నిర్మించడానికి రాయబారులుగా మారవచ్చునని పేర్కొన్నారు. వర్సిటీ వీసీ ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ మాట్లాడుతూ సార్వత్రిక మానవ విలువల ప్రాముఖ్యతను వివరించారు. దేశాల మధ్య సరిహద్దులు లేకుండా మానవత్వం అభివృద్ధి చెందాలని నొక్కి చెప్పారు. అనంతరం వివిధ దేశాల నుంచి వచ్చిన విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వివిధ రకాల పోటీల్లో సత్తాచాటిన విద్యార్థులకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో యువత పాత్ర కీలకం

ప్రజాశక్తి - ఎఎన్‌యు : దేశాభివృద్ధికి ఆ దేశ యువత కీలకమని వారు ముఖ్య భూమిక పోషించి దేశాన్ని ముందుకు నడిపించాల్సిన బాధ్యతను తీసుకోవాలని ఆంధ్ర విశ్వవిద్యాలయంలోని బోర్డ్ ఆఫ్ కమ్యూనిటీ డెవలప్మెంట్ త్రు ఎడ్యుకేషన్ (బిసిడిఇ) కోఆర్డినేటర్ ఆచార్య ఎన్‌ఏడి పాల్ అన్నారు. సోమవారం విశ్వవిద్యాలయంలోని ఎన్‌ఎస్‌ఎస్ ఆధ్వర్యంలో శాంతియుత దేశ నిర్మాణంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ల పాత్ర అనే అంశంపై అవగాహన సదస్సును ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ డి. రవి శంకర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎన్‌ఏడి పాల్ మాట్లాడుతూ సమాజ సేవలో 100శాతం మార్కులు తెచ్చుకున్నప్పుడే వ్యక్తిత్వం వికసిస్తుందని అన్నారు. ప్రతి ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్ సామాజిక బాధ్యతను తమవంతుగా తీసుకొని సమాజంలో నెలకొన్న రుగ్మతలను తొలగించడానికి ప్రయత్నం చేయాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్ రవి శంకర్ రెడ్డి ఆచార్య కేవీ. నిరూపమ, డాక్టర్ డి. శ్రీనివాసరావు, వాలంటీర్లు, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

స్పందన అర్జీలను సకాలంలో పరిష్కరించాలి : కలెక్టర్



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు : స్పందనలో ప్రజల నుండి అందిన ఫిర్యాదు లను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి అధి ,కారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని ఎస్.ఆర్. శంకరన్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, డిఆర్‌ఓ పెద్దిరోజా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీ కుమారి, స్వాతి, రెవెన్యూ డివిజనల్ అధికారి పి.శ్రీఖర్ వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 151 అర్జీలను స్వీకరిం చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల నుండి అందిన స్పందన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతగా పరిష్కరించాలన్నారు. పరిష్కరించిన ఫిర్యాదులు తిరిగి రీఓపెన్ కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాల న్నారు. రీఓపెన్ అయి పెండింగ్‌లో వున్న పిటీ షన్లను క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే సంబంధిత అధికారులు పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే సర్వీస్ రిక్వెస్టుల పరిష్కా రంపై శ్రద్ధ పెట్టాలన్నారు. స్పందన కార్యక్రమ ప్రారంభా నికి ముందు జిల్లా సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ రీసర్వే పనులు పూర్తి చేయాలన్నారు. ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ పంపిణీని వేగవంతం చేయాలన్నారు. సర్వీసు రిక్వెస్టుల్లో పెండింగ్‌లో వున్న మ్యూటేషన్లను వెంటనే పూర్తి చేయా లన్నారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కార్డులు సంపూర్తిగా పంపిణీ చేయాలన్నారు. కార్యక్రమంలో హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్, సాంఘీక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్. వెంకటేశ్వర్లు, డిఎస్‌ఓ కోమలి పద్మ, డియం అండ్ హెచ్‌ఓ డాక్టర్ విజయలక్ష్మి, డిఈఓ శైలజ, సిపిఓ శేషశ్రీ, డిటిసి షేక్.కరీం తదితర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

గుంటూరు ఛానల్‌లో గుర్రపు డెక్క తొలగించాలి

గుంటూరు ఛానల్‌లో గుర్రపు డెక్క, తూటాకు, ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించి, ప్రజలకు మెరుగైన నీటి సదుపాయం కల్పించాలని సిపిఐ, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో స్పందనలో వినతిపత్రం అందజేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్‌కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు కొల్లి రంగారెడ్డి మాట్లాడుతూ మంగళగిరి, పొన్నూరు, ప్రత్తిపాడు నియోజకవర్గాల పరిధిలో సుమారు 30వేల ఎకరాలకు సాగునీరు, మంగళగిరి, జిఎంసితోపాటు 30 గ్రామాలకు త్రాగునీటి అవసరాలు తీరుస్తుందన్నారు. ఈ కాల్వపై ఉన్న చప్టాలు బలహీనపడి, పగుళ్ళు ఏర్పడి ఉండవల్లి, తాడేపల్లి, మంగళగిరి, పెదకాకాని ప్రాంతాల నుండి మురుగునీరు కాల్వల్లో కలుస్తుందన్నారు. చప్టాలకు మరమ్మతులు చేపట్టాలని కోరారు. అర్జీ ఇచ్చిన వారిలో పి.శివాజీ, కె.విఠల్‌రెడ్డి, ఇ.సూర్య నారాయణ, సిహెచ్.విష్ణువర్ధన్‌రెడ్డి, శివారెడ్డి ఉన్నారు.

స్పందనలో వినతుల స్వీకరణ

సత్వర పరిష్కారానికి ఎస్‌పి ఆదేశం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి



జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహించే స్పందన ద్వారా ప్రజల నుంచి జిల్లా ఎస్‌పి తుషార్ దూడి వినతులను స్వీకరించారు. తన చాంబర్‌లో కాకుండా విజ్ఞాపన దారుల వద్దకు వచ్చి నేరుగా వారి సమస్యలను ఆలకించారు. అర్జీలను స్వీకరించి, అర్జీదారులతో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను విని, సమస్యలను సత్వరం పరిష్కరించవలసినదిగా సంబంధిత పోలీస్ అధికారులను ఆదేశించారు. తుషార్ దూడి మాట్లాడుతూ స్పందన కార్యక్రమంలో వచ్చిన ఫిర్యాదులలో అధిక కట్నం గురించి, ఆర్థిక సంబంధమైన విషయాలు, మోసాలకు సంబంధించి మొదలైన పిర్యాదులు వచ్చాయని సదరు పిర్యాదుల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇచ్చి వాటిని త్వరగా పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వినతులపై క్షుణ్ణంగా పరిశీలించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ఈ జరిగిన స్పందన కార్యక్రమంలో కుటుంబ కలహాలు, ఆర్థిక పరమైన నేరాలు, ఆస్తి తగాదాలు, ఉద్యోగాలకు మరియు ఇతరత్రా కారణాలతో ప్రజలు ఫిర్యాదులు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటిపై చట్ట ప్రకారం విచారణ జరిపి, నిర్దేశించిన గడువు లోగా ఫిర్యాదు దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించడం జరుగుతుందని, సుదూర ప్రాంతాల నుండి ఎస్పీ కార్యాలయానికి వద్దులు, మహిళలు ఇచ్చిన పిర్యాదులు త్వరగా పరిష్కరించాలని ఆయన అధికారులను ఆదేశించారు.

108 మందికి వ్యవసాయ డ్రోన్లు పంపిణీ

ప్రజాశక్తి పెదనందిపాడు రూరల్



లబ్ధిదారులకు డ్రోన్స్ అందజేస్తున్న హెనీ క్రిస్టీనా తదితరులు

భారత రసాయనాలు మరియు ఎరువుల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వారి సహకారంతో సోమవారం మండలంలోని అబ్బినేనిగుంటపాలెంలో ఎస్‌హెచ్‌ఎం స్వయం సహాయక సంఘాలకు చెందిన 108 మంది మహిళలకు డ్రోన్లు పంపిణీ చేశారు.ముఖ్య అతిధులుగా జడ్‌పి ఛైర్‌పర్సన్ హెనీ క్రిస్టీనా, ఇండియన్ ఫెర్టిలైజర్ డైరెక్టర్ అనురాగ్ రోహిత్గి , ఆచార్య ఎన్జీ రంగా విశ్వవిద్యాలయం విసి ఆర్ శారదా జయలక్ష్మి దేవి, కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వైస్ ప్రెసిడెంట్ జీవి సుబ్బారెడ్డి , ఏపీ కమిషనరేట్ జేడి వీడివి కృపాదాస్, ఏపీ కమిషనరేట్ జెడి హరిబాబు చౌదరి తదితరులు ప్రసంగించారు. వ్యవసాయ రంగంలో సుమారుగా 60 శాతం మహిళల భాగస్వామ్యం ఉందని వారిని ఆర్థికంగా ప్రోత్సహించి, నూతన సాంకేతికతను అందించి వారిని ఆర్థికంగా బలోపేతం చేయాలన్న లక్ష్యంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 'నమో డ్రోన్ దీదీ' లో భాగంగా దేశవ్యాప్తంగా 1,000 మంది మహిళలకు ఉచిత డ్రోన్ల పంపిణీ చేపట్టినట్లు తెలిపారు. తక్కువ ఖర్చుతో, తక్కువ నీటితో, నూతన సాంకేతికతతో ఇవి రైతులకు అత్యంత ఉపయోగకరంగా ఉంటాయని వారు పేర్కొన్నారు. రైతులు రసాయనిక ఎరువులతో పాటు సేంద్రియ ఎరువులను కూడా ఉపయోగించాలని తద్వారా భూసారం తగ్గకుండా ఉంటుందని సూచించారు. మహిళా లబ్ధిదారులకు ముందుగానే సాంకేతిక విషయాలలో శిక్షణను ఇచ్చి సర్టిఫికెట్‌లను అందజేశామన్నారు.



ఇస్లామిక్ కౌన్సిల్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

స్థానిక పట్టాభిపురం షాదీఖానాలో రూ.1.81 కోట్ల నిధులతో నిర్మించిన ఇస్లామిక్ కౌన్సిల్ సెంటర్, లైబ్రరీ భవనాన్ని సోమవారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజని ప్రారంభించారు. హాజరైన ఎమ్మెల్సీలు అప్పిరెడ్డి, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యే మద్దాలి గిరి, మేయర్ కావటి మనోహర్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి విడదల రజని మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం ముస్లింల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి ముస్లింలకు 4 శాతం రిజర్వేషన్ కల్పించారని, దాని ద్వారా ఎంతో మంది ముస్లిం విద్యార్థినీ, విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకుని ప్రస్తుతం ఉన్నత స్థితిలో ఉన్నారని తెలిపారు. చంద్రబాబు ఇప్పుడు మళ్లీ తన నిజస్వరూపాన్ని బయట పెట్టుకుని బిజెపి పొత్తు కోసం వెంపర్లాడు తున్నారని దుయ్యబట్టారు. ముస్లింలంతా ఈ విషయాన్ని గమనించి, వచ్చే ఎన్నికలలో టిడిపికి తగిన బుద్ధి చెప్పాలన్నారు. సమావేశంలో ఉలామా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు షేక్ అబ్బాస్, షేక్ రోషన్, గౌరవాధ్యక్షుడు ముఫ్తీ అబ్దుల్ బాసిత్ ఖాసిం, ఉపాధ్యక్షుడు షేక్ బషీర్ అహ్మద్, ఆర్గనైజింగ్ సెక్రటరీ మహబూబ్ అహమ్మద్ పఠాన్, తదితరులు పాల్గొన్నారు.

గుంటూరు బార్ అసోసియేషన్ ఎన్నికలు

28న పోలింగ్, విజేతల ప్రకటన

ప్రజాశక్తి - గుంటూరు లీగల్ : గుంటూరు బార్ అసోసియేషన్ 2024- 25కు సంవత్సరానికి సంబంధించి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడానికి సోమవారం ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. ఈనెల 15, 16 తేదీల్లో నామినేషన్ల దాఖలు, అధికారులు పరిశీలించి తుది జాబితాను 18వ తేదీన ప్రకటిస్తారు.19న విత్‌డ్రా, 28న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకు పోలింగ్, అదేరోజు ఓట్ల లెక్కింపు, విజేతల ప్రకటన ఉంటుంది. ఎన్నికల అధికారిగా బార్ అసోసియేషన్ ప్రస్తుత అధ్యక్షులు కెవికె సురేష్ వ్యవహరించనున్నారు. ఇప్పటికే అధ్యక్ష పదవికి కాసు వెంకటరెడ్డి, యంగళశెట్టి శివసూర్యనారాయణ (బబ్లూ) పోటీలో ఉండి ప్రచారాన్ని కొనసాగిస్తున్నారు.